15



# వనమే మనం.. మనమే వనం

ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ మంగళవారం । 8 జూలై 2025 । ■ 15 పేజీలు

- ఇచ్చోడ బస్టాండ్‌లో సౌకర్యాల కొరత..
- తాగేందుకు నీరు లేక ఇబ్బందులు
- దుర్గంధ భరితంగా బస్టాండ్ పరిసరాలు
- బస్టాండ్‌లో నిత్యం అపరిశుభ్ర వాతావరణం..
- కనీస సౌకర్యాలు కల్పించని ఆర్టీసీ..
- బస్టాండ్ ప్రాంగణమంతా బురదమయమే..
- చిన్నపాటి వర్షానికే చెరువు తలపిస్తున్న ఇచ్చోడ ప్రయాణ ప్రాంగణం పరిసరాలు
- ప్రయాణికుల అవస్థలు



# ఆర్టీఛీ.. బస్టాండ్

## చార్జీలు ఫుల్.. సౌకర్యాలు నిల్

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ప్రయాణ ప్రాంగణంలో కాలు మోపాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. బురదలో కాలు వేస్తే ఎక్కడ జారిపడిపోతామొననే విధంగా ప్రయాణ ప్రాంగణం ప్రమాదకరంగా మారింది. గతంలో నిరుపయోగంగా ఉన్న ఈ బస్టాండ్‌ను ఇటీవల ఉపయోగంలోకి తీసుకువచ్చారు. ప్రయాణికుల కోసం నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను ఉపయోగంలోకి తీసుకువచ్చినప్పటికీ, శిథిలావస్థకు చేరిన బస్టాండ్‌లో చేపట్టాల్సిన మరమ్మతులు మాత్రం శూన్యంగానే ఉన్నాయి. రహదారిపై ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక దృష్టి సారించి గత కొన్ని ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రయా ణ ప్రాంగణాన్ని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి మళ్ళీ ఉపయోగంలోకి తీసుకువచ్చారు. కానీ అధికారులు నామమాత్రంగానే మరమ్మత్తులు చేపట్టి ప్రయాణ ప్రాంగణాన్ని పున: ప్రారంభించారు. అయితే పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికే చెరువుల తలపించే బస్టాండ్‌కు రావాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు.

-ప్రభాత సమాచారం, ఇచ్చోడ



6లో

2



మంచిర్యాల, బెల్లంపల్లి..

# రైల్వేస్టేషన్‌ల అభివృద్ధికి కృషి

- ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు
- బెల్లంపల్లిలో పనులు పూర్తి చేయాలి..
- రైల్వే నిర్మాణ పనుల పరిశీలన
- పలు ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌కు వినతులు..
- రైల్వే స్టేషన్ సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్

మంచిర్యాల, బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌ల అభివృద్ధికి కృషి చేస్తామని దక్షిణ మధ్య రైల్వే జీఎం సందీప్ మాథూర్ పేర్కొన్నారు. అమృత్ భారత్ పథకం ద్వారా 26.9 కోట్ల రూపాయలతో మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం రైల్వే అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అన్ని హంగులతో రైల్వే స్టేషన్ కొత్తరూపు సంతరించుకుంటుందన్నారు. ప్రయాణికులకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు.

## ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా

మా బిడ్డల చదువుకునే స్కూల్లో ఫీజులు కట్టాలని చెబుతున్నారని, ఫీజులు కడితేనే స్కూల్‌కి పంపాలని చెబుతున్నారనీ, మా బిడ్డల చదువులెట్లానని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సోమవారం ఉ ట్నూర్ ఐటీడీఏ ముందు ధర్నా చేపట్టారు. ధర్నాకు ఆదివాసీ జిల్లా నాయకులు రవీందర్ మద్దతు తెలిపారు. గిరిజనులమైన మేము మా పిల్లలకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికయ్యారని, మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదన్నారు.





# ముందుకు సాగని ఆర్‌వోబి

- ఎక్కడి పనులు అక్కడే..
- భూ సేకరణ నిధుల విడుదలలో జాప్యం
- ప్రతీ రోజు 20 నుంచి 30 సార్లు గేటు పడుతుండడంతో తప్పని తిప్పలు..
- గేటు పడిన దాటి వెళుతున్న వైనం
- వాహనదారుల ఇబ్బందులు
- రైల్వే ఓవర్ బ్రిడ్జి త్వరగా పూర్తయ్యేలా చూడాలంటున్న ప్రజలు..

14

సరిపడా యూరియా బస్తాలు లభ్యం కాకపోవడంతో రైతులు ఆందోళనలు, నిరసనలు చేపడుతున్నారు. ఎకరానికి రెండు బస్తాల చొప్పున అందిస్తున్నారు. దీంతో అన్నదాతలు పీఏసీఎస్‌లు, హాకా కేంద్రాల వద్ద బారులుదీరుతున్నారు. రెండు, మూడు రోజులు వేచిచూసినా కొంతమందికి ఒక్క బస్తా అందడం లేదు. రెబ్బెన మండలంలోని పీఏసీఎస్‌కు ఇప్పటివరకు కేవలం మూడు లారీ లోడ్ల యూరియా సరఫరా కాగా.. ప్రతీ రైతుకు కేవలం రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. రెండోరోజు గురువారం ఆలస్యంగా పీఏసీఎస్ కార్యాలయాన్ని తెరిచారు. అధికారుల తీరును తప్పుపడుతూ రైతులు రాస్తారోకో చేపట్టారు.



## కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీగా అనిల్ యాదవ్

- సంస్థాగతంపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్..
- గ్రామ స్థాయి నుంచి కొత్త కమిటీలు
- తాజాగా జిల్లాకు ఇన్‌చార్జీ నియామకం

## అటవీ భూములను ఆక్రమిస్తే చర్యలు

- అటవీ చట్టాలను ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు
- అధికారులతో టాస్కోర్స్ టీం ఏర్పాటు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



# మంచిర్యాల రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి

- దక్షిణమధ్య రైల్వే జీఎం సందీప్ మాథుర్
- బెల్లంపల్లిలో రైల్వే నిర్మాణ పనులనుపూర్తి చేయాలి
- రైల్వే నిర్మాణ పనుల పరిశీలన
- పలు ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌కు వినతులు..
- రైల్వే స్టేషన్ సందర్శించిన జీఎం సందీప్ మాథుర్







**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని దక్షిణ మధ్య రైల్వే జీఎం సందీప్ మాథుర్ పేర్కొ న్నారు. అమృత్ భారత్ పథకం ద్వారా 26.9 కోట్ల రూపాయలతో మంచి ర్యాల రైల్వేస్టేషన్‌లో జరుగు తున్న అభివృద్ధి పనులు సోమ వారం రైల్వే అధికా రులతో కలిసి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడు తూ అన్ని హంగులతో రైల్వేస్టేషన్ కొత్త రూపు సం తరించుకుంటుందన్నారు. ప్రయాణికులకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా అ త్యాధునిక సౌకర్యాలతో పాటు మెరుగైన సేవలందిం చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ భారత్ పథకం ప్రజల పాలిట వ రమన్నారు. మరికొన్ని రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తై ప్రజలకు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ రైల్వే మేనేజర్‌భరత్ కుమార్ జైన్, మంచిర్యాల రైల్వే మేనేజర్ ముత్తినేని రవీందర్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

**వందే భారత్ రైలును ఆపాలని వినతి...**

మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో వందేభారత్ రైలును నిలపాలని కోరుతూ సోమవారం మంచిర్యాల రైల్వే స్టేషన్‌కు వచ్చిన దక్షిణమధ్య రైల్వే జీఎం సందీప్ మాథుర్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంక టేశ్వర్‌గౌడ్ వినతి పత్రం అం దించారు. మంచిర్యాల రైల్వేస్టేషన్ రెవెన్యూ పరంగా అతి పెద్దదని, మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రె స్ రైళ్లతో పాటు వందేభారత్ రైలును నిలుపుదల చేయాలని కోరారు. మంచిర్యాల నుంచి తిరుపతికి వెళ్లేందు కు ప్రతి రోజు రైళ్లను నడపాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణాధ్యక్షుడు అమిరి శెట్టి రాజ్‌కుమార్, ము ల్కల మల్లారెడ్డి పాల్గొన్నారు.

**బెల్లంపల్లి మూడో రైల్వే లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..**

**బెల్లంపల్లి :** 3వలైన్ ట్రాక్ నిర్మాణ పనులను త్వ రిగతిన పూర్తి చేయాలని దక్షిణ మధ్య రైల్వే జీఎం సందీప్ మ?థుర్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ పరిశీలిం చారు. రైల్వే స్టేషన్‌తో పాటు ఆ వరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీ లించారు. అనంతరం అధికా రులతో మాట్లాడుతూ 3వ రైల్వేలైన్ ట్రాక్ నిర్మాణ పనుల విషయంలో అ ధికారులందరూ సమిష్టిగా పనులు చేపట్టి త్వరిత గన నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. బెల్లం పల్లికి వచ్చిన రైల్వే జీఎంకు సీపీఐ నాయకులు వి నతిపత్రం అందజేశారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో నవజీవన్, గ్రాండ్ ట్రాక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపే వి ధంగా చూడాలని జీఎం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే బెల్లంపల్లిలోని రాంనగర్ అండర్ బ్రిడ్జీని ప్రారంభిం చి ప్రజలకు, వాహనదారులకు రాకపోకల అనుమ తిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ సీ నియర్ నాయకులు చిప్ప నర్సయ్య, పట్టణ కార్యదర్శి రాజమౌళి, నాయకులు తిలక్, రత్నం రాజ్యం, మల్లేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

- అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణ పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు..
- పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్కోఫ్స్ టీంను ఏర్పాటు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నా రు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్‌లతో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, రవికుమార్, వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు, అటవీ రేంజ్ అధికారులతో అటవీ భూముల ఆక్రమణల నిరోధంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్కోఫ్స్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణ పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆక్రమణకు పాల్పడిన వారు ఎవరైనా సహించేది లేదని తెలిపారు. ఇటీవల కొంత మంది అటవీ శాఖ అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని, ఇటువంటి ఘటనను సహించేది లేదన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకే అధికారులు నడుచుకుంటారని, ప్రతీ ఒక్కరూ అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.



## వరిలో కాలిబాటలు

# ఏర్పాటు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి

**మందమర్రి, జూలై 7 (ప్రభాత సమాచారం)** రైతులు వరి నాట్లు వేసే సమయంలో తమ పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవ సాయ అధికారి కిరణ్మయి అన్నారు. మండలంలోని సా రంగపల్లి గ్రామ శివారులోని పొలంలో సోమవారం నాట్లు వేస్తున్న మహిళ కూలీలకు కాలిబాటల ఏర్పా టుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... వరిలో నాట్లు వేసే సమయంలో తూర్పు పడమరలుగా ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీ మీటర్ల ఎడమతో కాలి బాటలు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా పైరుకు గాలి వెలుతురు బాగా సోకి పంట ఎదుగుతుందని, అంతేకాకుండా పంటలో దోమపోటు ఉధృతిని తగ్గించు కోవచ్చని, ఎరువులు, పురుగు మం దుల పిచికారికి సౌకర్యవంతంగా ఉండి పైరుని పరిశీ లించేందుకు అనుకూలంగా ఉంటాయన్నారు. నారు కొనలను తుంచి నాటు వేయడం ద్వారా కాండం తొలు చు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చన్నారు. 10 నుంచి 15 సెంటీమీటర్ల ఎడమతో ఒక దుబ్బుకు మూడు నాలుగు కర్రలతో నాటు వేయాలని తద్వారా ఎక్కువగా పిలకలు వచ్చి అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఎక్కువ నారు వినియోగించడం ద్వారా పంట ఎదు గుదల తగ్గి ఎక్కువ పిలకలు రాక దిగుబడులలో తగ్గు దల కనిపిస్తుందని సూచించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని ఆమె సూ చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్త రణ అధికారులు ముత్యం తిరుపతి, సైండ్ల కనకరాజు, రైతు బిక్షపతి, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## యుత వ్యాపారంలో రాణించాలి

**నిర్మల్, జూలై 7 (ప్రభాత సమాచారం)** మారిన మార్కెటింగ్ సిస్టం కారణంగా ఈ రోజుల్లో చాయ్ దందా చాలా సేఫ్ అని బీజేవైఎం నేత మహే శ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నరాల సుహాస్ అనే యువకుడు తన సొంత ఆలోచనతో చైన్ ఆఫ్ చాయ్ సెంటర్స్‌లో భాగంగా ఏర్పాటు చేసిన టీ సెంటర్ ను ఆయన ప్రారంభిం చారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు సైతం కొత్త కొత్త ఆలోచనలతో ఇలాంటి వ్యాపారాలు ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. తక్కువ పెట్టుబడితో ప్రారంభించే ఇలాంటి వ్యాపారాలు యువ త విషయంలో చాలా సేఫ్ అని ఆయన పేర్కొన్నారు. అక్కడే మహేశ్వర్ రెడ్డి అందరితో కలిసి టీ తాగారు.

## మార్నింగ్ వాక్‌తో

# జనం చెంతకు

### ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)** ఇందిరమ్మ ఇంట్లో ఉండి ఎమ్మెల్యేగా గెలుపొందిన నిరుపేద యువకుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తన ఆహా ర్యాన్ని అలాగే కొనసాగిస్తున్నారు. ఉదయం ఐదు గంటలకే లేచి తన నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో మా ర్నింగ్ వాక్ చేస్తూ జనం ఇంటి తలుపు తడుతున్నారు. గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీలు తాగునీరు వంటి సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడి కక్కడే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదా రులను అడిగి తెలుసుకుంటున్నారు. ఇప్పటి దాకా వచ్చిన డబ్బుల వివరాలను అడిగి తెలుసుకుంటూనే, అధికారులు ఏమైనా సతాయిస్తున్నారా... అని ఆరా తీశారు. ఖానాపూర్ మండలం బాదన్ కుర్తి గ్రామంలో ఆయన స్థానికులతో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. అందరూ ఎమ్మెల్యేలు ఇలాగే ఉంటే ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**బెల్లంపల్లి, జూలై 7 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా బెల్లంపల్లి తిలక్ గ్రౌండ్ నుంచి ఎమ్మార్పీఎస్ శ్రేణులు ర్యాలీ చేపట్టారు. పట్టణ పురవీధుల మీదుగా కాంటా చౌరస్తా వరకు ర్యాలీ జరిగింది. కాంట అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు మల్లారం చిన్న రాజం, నాతరి స్వామి, చెన్నూరు సమ్మయ్య, రత్నం ఐలయ్య, ఎల్తూరి సురేష్, ఎల్తూరి శంకర్, రామగిరి మహేష్, శ్రీకాంత్, వినేష్, శివ, రాయలింగు, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### వసతి గృహ విద్యార్థులకు

# మెరుగైన విద్యనందించండి

**విద్యార్థులు ఉన్నత లక్ష్యం కోసం శ్రమించాలి - విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి**

**ఆదిలాబాద్‌లో బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా**







**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల, పీహెచ్‌సీ ఆశ్రమ పాఠశాలలను పిఓ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు . సూచించారు. భోజనానికి వాడే నిత్యావసర సరుకులు నాణ్యమైనవి వాడాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యా ధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్ల శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### పెండింగ్‌లో ఉన్న ఉపకార

## వేతనాలు విడుదల చేయాలి

**తానూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

భారత విద్యార్థి ఫెడరేషన్ తానూర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని తానూర్ పట్టణంలో విద్యార్థులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా దిగంబర మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఫీజు రియంబర్స్మెంట్ లేక ఇబ్బందులకు గురి అయ్యే సందర్భాలు కనిపించడం జరిగింది. కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నారు. కొంతమంది విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పం దించి పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులువిజయ్, చరణ్, సమీర్, సాయి, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఉపయుక్తం

### యోగ మాస్టర్ కొంపెల్లి రమేష్ కుమార్



**మందమర్రి, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ప్రస్తుత యాంత్రిక జీవనంలో మానవులు ఎదుర్కొంటున్న తీవ్ర ఒత్తిడిని అధిగమించేందుకు యోగ దివ్య ఔషధమని ప్రతి ఒక్కరు యోగాను సాధన చేసి ఒత్తిడిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ప్రముఖ యోగ మాస్టర్ కొంపెల్లి రమేష్ కుమార్ కోరారు. పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మద్ది శంకర్ యోగా సాధనలో భాగంగా చేస్తున్న ప్రతి రోజు 108 సూర్య నమస్కారాలు సోమవారం నాటికి వంద రోజులకు చేరడంతో ఆయనను అభినందించి మాట్లాడారు. ప్రతిరోజు 108 సూర్య నమస్కారాలు యోగాసనాలు వంద రోజులు పూర్తి చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. శంకర్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు యోగాను ఆచరించాలన్నారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఒత్తిడిని జయించవచ్చని తద్వార సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందన్నారు. యోగాలో బాగంగా సూర్య నమస్కారాలు, ఇతర యోగా ఆసనాలను ప్రతి ఒక్కరు ఆచరించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చున్నారు. ఈ సందర్భంగా 108 సూర్య నమస్కారాలు వందరోజులు పూర్తిచేసిన మద్ది శంకర్‌ను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో యోగా మాస్టర్లు వెంకటేష్, లక్ష్మణ్, రమేష్, ఓం ప్రకాష్‌లు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా



**ముథోల్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ముథోల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎన్ ఎఫ్ ఎస్ ఎం మినికిట్స్ కంది విత్తన పంపిణీని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి కష్టం రానివ్వకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సూచనలు, సలహాలు అందివ్వాలని కోరారు. బైంసా ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్ , వ్యవసాయ శాఖ అధికారులు , వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాం తనిఖీ

**నిర్మల్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాం కేంద్రాన్ని నెలవారీ సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని అన్ని రిజిస్టర్లు, భద్రతా ప్రమాణాలను ఆమె సమీక్షించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో గోదాం భద్రత నిరంతరంగా కొనసాగించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం గోదాం ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్ పాల్గొన్నారు.



### కార్పొరేట్ కాలేజీలకు

## ఐదుగురు విద్యార్థులు ఎంపిక

**ఖానాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్, కరీంనగర్ కార్పొరేట్ కాలేజీల్లో మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు మైస నందిని,సముద్రాల స్నిగ్ధ,మైలారపు హర్షిణి,కొట్టే హర్షవర్ధన్,గుమ్ముల చరణ్‌లు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీట్లు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### శాంతిఖనిపై జేపీసీ గేట్ మీటింగ్



**బెల్లంపల్లి, జూలై 7 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో అన్ని రకాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ప్రతినిధులు కోరారు. సోమవారం శాంతిఖనిపై జరిగిన గేటు మీటింగ్ లో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈనెల 9న చేపట్టని దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ సభ్య సంఘాల నేతలు ఏఐటీయూసీ నుంచి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, టీబీజీకేఎస్ నుంచి వెంకటరమణ, ఐఎన్టీయూసి నుంచి కుక్కల ఓదెలు, సీఐటీయూసీ నుంచి ఎస్. వెంకటస్వామి మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను కేంద్రం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించాలన్న ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ ల పేరుతో కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడంతో పాటు కార్మికుల హక్కులను హరించేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ సార్వత్రిక సమ్మెలో శాంతిఖని నుంచి ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమ్మె రోజు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు దాసరి తిరుపతి గౌడ్, బియ్యాల వెంకటస్వామి, ప్రవీణ్ కుమార్, హనుమంతరావు, దాడి రమేష్, మిట్టపల్లి రమేష్, ఐలయ్య, శ్యామ్, వెంకటేష్ పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**అధికారులు సమన్వంతో అర్జీలను పరిష్కరించాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నిర్మల్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. భూభారతి చట్ట అమలుపై తహసీల్దార్లు కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. జూలై 9న జిల్లా కేంద్రంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, న్యాయనిపుణులు పాల్గొని చట్ట విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. అంతేకాక, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ దినోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

## ప్రమాదం జరిగితే గాని
# పట్టించుకోరా..!
### వంగిపోతున్న విద్యుత్ స్తంభాలు

**ఖానాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలోని పాత బస్టాండ్ నుండి అంగడి బజార్ వెళ్లే దారిలో గల ఇనుప స్తంభాలతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. కొన్ని స్తంభాలు వంగిపోగా, కొన్ని స్తంభాలు ముట్టుకుంటే విద్యుత్ షాక్ వస్తున్నట్లు అక్కడి ప్రజలు తెలిపినారు. దాదాపు 60 సంవత్సరాల క్రితం వేసిన ఈ స్తంభాలను తొలగించి సిమెంటు స్తంభాలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు అప్రమత్తమై స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



---

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



**జన్నారం, జూలై 7 (ప్రభాత సమాచారం)**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి వేదిక ప్రజావాణి అని జన్నారం మండల తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన లో ప్రజావాణిలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను తమకు తెలిపితే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సంగీత, ఎంఈఓ విజయ్ కుమార్, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

# ఆర్టీసీ ప్రయాణికులకు సదుపాయాలు కల్పించాలి
### తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

**ఖానాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు వారి సౌకర్యార్థం బస్సులు పెంచి సదుపాయాలు కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఖానాపూర్ చైర్మన్ షేక్ షకీల్ కోరారు. ఈ మేరకు సోమవారం ఖానాపూర్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇటీవల ఆర్టీసీ బస్సులలో బస్సు కెపాసిటీ 46 మంది కాగా 100కు పైచిలుకు ప్యాసింజర్లను తీసుకువెళ్లడం దీంతో పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో ఇలాంటి సందర్భాల్లో అనేక ప్రమాదాలు కూడా చోటుచేసుకున్న దాఖలాలు ఉన్నాయని, వారితో పాటు మహిళా కండక్టర్లకు టికెట్ ఇష్యూ చేయడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా విధి నిర్వహణలో డ్రైవర్లు, కండక్టర్లు, నానా అవస్థలు పడుతున్నారని వారు అన్నారు.




ఈ నేపథ్యంలో ఆర్టీసీ కనీస బస్సు సర్వీసులు పెంచి తగిన వసతులు కల్పించాలని కోరారు. ఆయనతో పాటు సంఘం వైస్ చైర్మన్ షేక్ అల్తాఫ్, తదితరులున్నారు.

---



## రుయ్యాడి పీరిలకు
# రాష్ట్రంలోనే ప్రత్యేకత
### హస్సేన్ హుస్సేన్‌ను దర్శించుకున్న కలెక్టర్ రాజర్షిషా

**తలమడుగు, జూలై 7 (ప్రభాత సమాచారం)**
మొహర్రం వేడుకల్లో ఆదిలాబాద్ తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో పేరుగాంచిన జిల్లా అని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన రుయ్యాడి హస్సేన్ హుస్సేన్ దేవస్థానాన్ని కలెక్టర్ సోమవారం దర్శించుకున్నారు. గ్రామానికి వచ్చిన కలెక్టర్ కు హస్సేన్ హుస్సేన్ దేవస్థానం నిర్వాకులు, విజయ డెయిరీ రాష్ట్ర మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో పీరిలకు కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకునే మొహర్రం వేడుకలు మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తున్నాయన్నారు. రుయ్యాడి సావార్లకు రాష్ట్రంలోనే ఎంతో ప్రత్యేకత ఉందని జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుండి మహారాష్ట్ర నుండి పెద్దఎత్తున భక్తులు వచ్చి పిరీలను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

---

# వందే భారత్‌కు హాల్టింగ్ ఇవ్వాలి

**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)**
వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం మంచిర్యాల రైల్వే స్టేషన్ ను సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సందీప్ మాథుర్‌కు వినతిపత్రం సమర్పించారు. వందే భారత్ రైలుకు హాల్టింగ్ ఇవ్వడం వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు.



---

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి
### ప్రజావాణికి భారీగా దరఖాస్తులు

**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోనిలు హాజరై అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో ఆయా మండలాల నుండి వచ్చిన 91 అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, వ్యవసాయ శాఖకు సంబంధించిన ఫర్టిలైజర్స్ షాప్స్, తదితర, హాస్టల్స్, వైద్య శాఖకు సంబంధించి ఆశ వర్కర్లు, ఫీల్డ్ విసిట్, ఫ్రైడే డ్రైడే, శాఖల అధికారులు, మండల అధికారులు, సిబ్బంది ఫీల్డ్ కి వెళ్లి వివరాలు సేకరించి రిపోర్ట్ ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా స్కూల్, హాస్టల్స్ లలో బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, డిన్నర్ వీటి పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**అర్జీలను త్వరగా పరిష్కరించాలి...**
**ఆసిఫాబాద్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్,ఆర్డీవో లోకేశ్వరరావుతో కలిసి అర్జీలు స్వీకరించారు. సమస్యలపై ప్రజలు వినతులను అందజేశారు.




### ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో

# పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

**అధికారులు అర్జీదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి - మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం గుండ్లసోమారం గ్రామానికి చెందిన జాడి తిరుపతి తమ తాతల నుండి కాస్తులో ఉన్న తమ భూమిని అటవీశాఖ వారు తమ భూమి అంటూ అడ్డుకుంటున్నారని, ఈ విషయమై విచారించి తమకు పూర్తి హక్కు కల్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సింగాపూర్, గుత్తదారిపల్లి, ఆర్ఆర్ కాలనీ -1 అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సమ్మయ్య తమ దరఖాస్తులో తమ కాలనీలో గోదావరి నీరు అందించాలని, మురుగు కాలువల వ్యవస్థ, కమానా బోర్డులు, అంగన్వాడీ కేంద్రం, బోర్వెల్స్, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. చెన్నూర్ మండలం బుద్దారం అంగన్వాడీ టీచర్ తగరం సునంధ తాను పని చేస్తున్న అంగన్వాడీ కేంద్రానికి భవనం లేదని, అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కేంద్రం ద్వారా 20 మంది పిల్లలు, 4గురు తల్లులు సేవలు పొందుతున్నారని, ఈ కేంద్రానికి స్వంత భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామానికి చెందిన జి. అశోక్ తమ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గది, వంటశాల, ఒక తరగతికి మరమ్మత్తులకు సంబంధించిన పనులు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తోట సతవ్వ తన మామయ్య నుండి తమకు రావలసిన వాటా భూమితో పాటు తన స్వంత భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములు, సింగరేణి క్వార్టర్లు, షాపులు కబ్జాకు గురయ్యాయని, మున్సిపల్ పరిధిలోని వార్డులలో రహదారులు మూసివేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఈ మేరకు బెల్లంపల్లిలో హైడ్రా తరహా కార్యాలయం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



వేదిక దిగివచ్చి.. ఫిర్యాదు స్వీకరించి.. సమస్య పరిష్కారాని హామీ

---



### బీసీలకు 42శాతం

# రిజర్వేషన్లు కల్పించాలి

**జన్నారం, జూలై 7 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు విజయ శంకర్ కోరారు. శనివారం జన్నారంలో మహిళా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షురాలిగా పర్ల సరోజ, ప్రధాన కార్యదర్శిగా పిల్లి సుజాత, సభ్యులుగా సుమలత, పోతు అనిత, కే.సుమలత, ఎం. రాజేశ్వరి, వరలక్ష్మి ఎన్నికయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే తమ హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తప్పనిసరిగా 42% బీసీలకు రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెరిస్తున్నామన్నారు కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కడార్ల నరసయ్య రవి ముదిరాజ్ పర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**మందమర్రి, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, పద్మశ్రీ మంద కృష్ణ జన్మదిన వేడుకలు పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్ అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ సారంగం మాట్లాడుతూ... సమాజంలో ఉన్న అనేక అస మానతలు రూపుమాపడానికి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుండి మందకృష్ణ నాయకత్వంలో నిర్వహించిన పోరాటాల ఫలితమే నేడు సమాజంలో మాదిగ జాతికి గౌరవం దక్కిందన్నారు. సమాజంలో ఉన్న పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకం, వితంతు, వికలాంగుల పెన్షన్ల పెంపుదల కోసం, రేషన్ కోట పెంపుదల



కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి, మంద కృష్ణకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు రాజు, చలపతి, రాజానర్సు, శంకర్, రామ్ శ్రీనివాస్, మల్లేష్, రత్నం మొగిలి, శ్రీనివాస్, మల్లేష్, కొమురయ్య, రవి, కుమార్, రవి పాల్గొన్నారు.

---

# గ్రామమంతా ఒక్కటై బీఆర్ఎస్‌లో చేరిక

**తాంసి, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ఆ గ్రామ ప్రజలంతా ఒక్కటై బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని పట్నంగూడ గ్రామ స్తులు సోమవారం నాడు గులాబీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ నేత అనిల్ జాదవ్ సమక్షంలో పట్నంగూడ గ్రామస్తులందరూ గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా డప్పుల సప్పుడుకు అనుగుణంగా స్టెప్పులు వేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని.. తమ పోడు పట్టాలు అందుతాయనే నమ్మకం కలిగిందని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలిపారు. ఊరు ఊరంతా బీఆర్ఎస్ పార్టీలో చేరడంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఏకతాటిపై నిలిచి, గులాబీ జెండాకు జై కొడుతూ.. కేసీఆర్ బాటలో నడిచేందుకు బీఆర్ఎస్ పార్టీ లో చేరిన పట్నంగూడ గ్రామస్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

---



### సీజనల్ వ్యాధులు పట్ల

# జాగ్రత్తగా ఉండాలి

**జన్నారం, జూలై 7 (ప్రభాత సమాచారం)**

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ సూచించారు. వానాకాలం నేపథ్యంలో జన్నారం మండలంలోని చింతగూడ తపాలాపూర్, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. వ్యాధిగ్రస్థులు తప్పకుండా మందులు వాడాలని సూచించారు. పలువురికి పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి, సంధ్య ఏఎన్ఎం రాజేశ్వరి ఆశా కార్యకర్తలు స్వరూప కళావతి గ్రామ కార్యదర్శి రాజన్న పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితునికి ఆర్థిక సాయం

**జన్నారం, జూలై 7 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం పోన్కల్కి చెందిన దూ మల్ల రాజ్ కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి, పోన్కల్, అక్క పల్లి గుడా ఉమ్మడి గ్రామాల సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం రాజ్ కుమార్ కుటుంబ సభ్యులను కలిసి రూ.15 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు రాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీం, మండల ప్రధాన కార్య దర్శి ఎల్లయ్య మద్రిపల్లి అంజన్న తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. బాధితుడు దూ మల్ల రాజుకు అండగా నిలవాలని కోరారు. దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.



---

# ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా

**బెస్ట్ అవైలెబుల్ స్కీం విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన**



**ఉట్నూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మా బిడ్డల చదువుకునే స్కూల్లో ఫీజులు కట్టాలని చెబుతున్నారని, ఫీజులు కడితేనే స్కూల్‌కి పంపాలని చెబుతున్నారనీ, ఇప్పుడు మా బిడ్డల చదువులెట్లానని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకుఆదివాసీ జిల్లా నాయకులు రవీందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రవీం దర్, విద్యార్థుల తల్లి దండ్రులు మాట్లాడుతూ. గిరిజనులమైన మేము మా పిల్లలకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికయ్యారని, మూడు సంవత్సరాలగా ప్రభుత్వం నుంచి నిధులు స్కూల్ కి నిధులు విడుదల చేయడం లేదన్నారు. దీంతో స్కూల్‌లో స్కీమ్ పరిధిలో విద్యార్థులకు ఫీజులు కట్టాలని యాజమాన్యాలు తేల్చి చెప్పారని తెలిపారు. స్కీమ్ కింద ఎంపిక అయిన విద్యార్థులకు ప్రభుత్వ మే ఫీజులు కడుతుందని సంబరపడిపోయామని, కానీ ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడం పట్ల విద్యార్థు లు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెస్ట్ అవలెబుల్ స్కీం నిధులు విడుదల చేసి విద్యార్థులను న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

- ఇచ్చోడ బస్టాండ్‌లో సౌకర్యాల కొరత..
- తాగేందుకు నీరు లేక ఇబ్బందులు
- దుర్గంధ భరితంగా బస్టాండ్ పరిసరాలు
- బస్టాండ్‌లో నిత్యం అపరిశుభ్ర వాతావరణం..
- కనీస సౌకర్యాలు కల్పించని ఆర్టీసీ..
- బస్టాండ్ ప్రాంగణమంతా బురదమయమే..
- చిన్నపాటి వర్షానికే చెరువు తలపిస్తున్న ఇచ్చోడ ప్రయాణ ప్రాంగణం పరిసరాలు
- ప్రయాణికుల అవస్థలు



# ఆర్టీఛీ.. బస్టాండ్

## చార్జీలు ఫుల్.. సౌకర్యాలు నిల్



**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ప్రయాణ ప్రాంగణంలో కాలు మోపాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. బురదలో కాలు వేస్తే ఎక్కడ జారిపడిపోతామోననే విధంగా ప్రయాణ ప్రాంగణం ప్రమాదకరంగా మారింది.** గతంలో నిరుపయోగంగా ఉన్న ఈ బస్టాండ్‌ను ఇటీవల ఉపయోగంలోకి తీసుకువచ్చారు. ప్రయాణికుల కోసం నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను ఉపయోగంలోకి తీసుకువచ్చినప్పటికీ, శిథిలావస్థకు చేరిన బస్టాండ్‌లో చేపట్టాల్సిన మరమ్మతులు మాత్రం శూన్యంగానే ఉన్నాయి. రహదారిపై ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక దృష్టి సారించి గత కొన్ని ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రయా ణ ప్రాంగణాన్ని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి మళ్ళీ ఉపయోగంలోకి తీసుకువచ్చారు. కానీ అధికారులు నామమాత్రంగానే మరమ్మత్తులు చేపట్టి ప్రయాణ ప్రాంగణాన్ని పున: ప్రారంభించారు. అయితే పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికే చెరువుల తలపించే బస్టాండ్‌కు రావాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు.

*-ప్రభాత సమాచారం, ఇచ్చోడ*



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ప్రయాణ ప్రాంగణంలో కాలు మోపాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. బురదలో కాలు వేస్తే ఎక్కడ జారిపడిపోతామోననే విధంగా ప్రయాణ ప్రాంగణం ప్రమాదకరంగా మారింది. గతంలో నిరుపయోగంగా ఉన్న ఈ బస్టాండ్‌ను ఇటీవల ఉపయోగంలోకి తీసుకువచ్చారు. ప్రయాణికుల కోసం నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను తిరిగి ఉపయోగంలోకి తీసుకువచ్చినప్పటికీ, శిథిలావస్థకు చేరిన బస్టాండ్‌లో చేపట్టాల్సిన మరమ్మతులు మాత్రం శూన్యంగానే ఉన్నాయి. రహదారిపై ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక దృష్టి సారించి గత కొన్ని ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రయాణ ప్రాంగణాన్ని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి మళ్ళీ ఉపయోగంలోకి తీసుకువచ్చారు. కానీ అధికారులు నామమాత్రంగానే మరమ్మత్తులు చేపట్టి ప్రయాణ ప్రాంగణాన్ని పున: ప్రారంభించారు. అయితే పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికే చెరువుల తలపించే బస్టాండ్‌కు రావాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు.

**బురదమయంగా ప్రయాణీకుల ప్రాంగణం...**

బస్టాండ్ ప్రాంగణంలో ఎక్కడ చూసిన బురదమయంగా మారింది. కొద్దిపాటి వర్షాలకే బస్టాండ్ పరిసర ప్రాంతంలో వరద నీరు చేరడంతో ఆ ప్రాంతం అంత బురదమయంగా మారుతోంది. బస్టాండుకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బురదలో ఏక్కడ కాలు వేస్తే జారీ పడతామోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం కనుక బస్సుల కోసం వచ్చే ప్రయాణికులకు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రయాణ ప్రాంగణం ఆవరణలో బురద వల్ల నడవడానికి సరైన దారి లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలు మోపితే ఎక్కడ కింద పడి కాలు విరుగుతుందో అని ఆచితూచి అడుగులేస్తున్నారు. బురదలో ప్రయాణికులు కాలువేస్తే బట్టలపై బురద చిల్లుతుందని బస్టాండుకు రావాలంటే భయం వేస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. ద్విచక్ర వాహనంపై వచ్చే ప్రయాణికులు అదుపు తప్పి బురదలో పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు వెంటనే స్పందించి బురదమయమైన ప్రయాణ ప్రాంగణంలో మరమ్మత్తులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.









# 'జీవో 282' రద్దు చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

వాణిజ్య సముదాయాల్లో పనిచేస్తున్న కార్మికుల పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోనం. 282 వెంటనే రద్దు చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. జీవో ప్రతులను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నాయకులు వాటిని చించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ప్రభుత్వం పనిగంటల పెంపు జీవో జారీ చేయడం సరికాదన్నారు. కార్మికుల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే కనీస వేతన జీవోలు సవరించాలన్నారు. కార్యక్రమంలో జగన్సింగ్, సురేందర్, పొచ్చన్న రమాకాంత్, చంద్రశేఖర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంక టేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, డిఆర్‌డిఓ దత్తారావు, జిల్లా మహిళా సమాఖ్య సభ్యు లు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లాకు 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఆయా శాఖల అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు రోజువారీగా క్రింది స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని తెలిపారు. గ్రామపంచాయతీలలోని నర్సరీలు, అటవీ శాఖ నర్సరీలలో అవసరమైన పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయని,ప్రతి ఒక్కరూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలని కలెక్టర్ వెంక టేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లాలో ఇందిరా మహి ళా శక్తి సంబరాల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్,ఆర్డీవో లోకేశ్వర్ రావు, డిఆర్‌డి ఓ దత్తారావు లతో కలిసి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, వివిధ మండలాల సమాఖ్య సభ్యులు, సెర్ప్ ఎ. పి. ఎం.లు, డి. పి. ఎం. లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ వరకు ఇందిర మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు మహిళా సంఘాల సభ్యుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో సంఘాలలో నమోదు కాని మహిళలను గుర్తించి చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి వనిత, కోశాధికారి కుసుమ, గౌరవాధ్యక్షురాలు శ్రీదేవి పాల్గొన్నారు.



## వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లో తొలగించిన వీధి వ్యాపారుల సమస్యలను పరిష్కరించాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. ఈ విషయమై సోమవారం కలెక్టర్ రాజర్షిషాను కలిసి విన్నవించారు. డివైడర్లను తొలగించి వీధి వ్యాపారులు వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత 45 రోజులుగా ఎలాంటి ఉపాధి లేక వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు షీటీంపై అవగాహన

**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఆసిఫాబాద్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మాట్లాడుతూ. విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల వంటి వాటిపై షీ టీం సభ్యులు స్వప్న, రజని, దినేష్‌లు వివరించారు. ఎవరైనా విద్యార్థులు వేదింపులకు గురైనట్లయితే షీంను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామదాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీలు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి

**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు కోరెంగా మాలశ్రీ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆదివాసీలకు అన్యాయం చేసే విధంగా కుమ్రం భీం జిల్లా ను కన్జర్వేషన్ రిజర్వ్‌గా నిర్ణయిస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 49 కూడా వెనక్కి తీసు కోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గానికి మద్దతుగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆదివాసీలు అధిక



సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సమస్యలపరిష్కారానికి త్వరితగతిన చర్యలు



**ఉట్నూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పరిపాలన అధికారి దామోదర స్వామి అధికారులను సూచించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు.దాస్తురాబాద్ మండలం మల్లపూర్ గ్రామానికి చెందిన మాదుబాయ్ తనకి పింఛన్ మంజూరు కొరకు, సాత్నాల మండలం సలపగూడ గ్రామానికి చెందిన భీంరావ్ తనకి ట్రైకర్ లోన్ ఇపించమని ,సిరికొండ మండలం లచ్చింపూర్ గ్రామానికి చెందిన సిడం మారు తనకు రైతు భరోసా మంజూరు చేయమని కోరారు , పింఛన్,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఏవో సంబంధిత శాఖల అధికారులను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మెస్రంమనోహర్,పి ఏచ్ ఓ సందీప్ కుమార్, ఏడిఎం ఏచ్ ఓ కుడిమేత మనోహర్,మేనేజర్ శ్యామల, డిపిఓ ప్రవీణ్, జేడీఎం నాగభూషణం, అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని, జీసీసీ భవనాన్ని కాపాడాలని వినతి

**కాసిపేట, జూలై 7 (ప్రభాత సమాచారం)**
కాసిపేట మండలం దేవాపూర్ ఏజన్సీ గ్రామంలో ఆక్రమణకు గురైన జీసీసీ భవనంతో పాటు ప్రభుత్వం భూమిని కాపాడాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఏజన్సీ గ్రామమైన దేవాపూర్ పీసా చట్టం అమలులో ఉన్నప్పటికీ కొంత మంది గిరిజనేతరులు ఆదివాసీలకు కేటాయించిన భూమిని, జీసీసీ భవనాన్ని ఆక్రమించారన్నారు. వెంటనే ప్రభుత్వ భూమిని, జీసీసీ భవనాన్ని కాపాడాలని, లేకుంటే ఆందోళన బాట పడుతామన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఆడె జంగు, జిల్లా గౌరవాధ్యక్షులు పెంద్రం హన్మంతు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మడావి అనంతరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కనక రాజు, సంద్ర భూమన్న, ఆత్రం జంగు, కుర్సింగ తిరుపతి, కనక గోవర్ధన్, పల్లె చంద్రయ్య, పెంద్రం ప్రభాకర్, సెడ్మాకి రాధ, ఆడె తిరుపతి, ఆడె శ్రీనివాస్, సిడం పాండు రంగ, లాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ఖానాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవంను, మంద కృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎంఎస్‌ఎఫ్ జాతీయ కార్యదర్శి బిక్కీ మురళి కృష్ణ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో క్రియాశీల పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం, ఆరోగ్యశ్రీ కోసం, వృద్ధుల, వితంతువుల పింఛన్ల పెంపు కోసం అహర్నిశలు పాటుపడింది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రె గంగాధర్, మునుగురి ప్రణీత్, జన్నారపు శంకర్, కుంటాల రాజన్న, గంగారం, బిక్కీ రాజన్న, హరీష్, శంకర్, రాజేశ్వర్, శివ, నరేందర్, దేవేందర్, ప్రవీణ్, దేవేందర్, శ్రీకాంత్, వినేష్ తదితరులు ఉన్నారు.



# జీవో 282ను రద్దు చేయాలి : సీఐటీయూ

**కాగజ్‌నగర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో 282 రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమ వారం కాగజ్‌నగర్ రాజీవ్‌గాంధీ చౌరస్తాలో ఆ జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోజుకి 8 గంటల పని విధానాన్ని మారుస్తూ 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282ను ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల న్నారు. ఆ జీవో యాజమాన్యాలు, దోపిడినీ మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయు ధంగా పేర్కొన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీ విధానాలకు తాము వ్యతిరేకమని చెప్తూనే మోదీ తెచ్చిన లేబర్ కోడ్ లలో పేర్కొన్న అంశాలను చాప కింద నీరులా ఇక్కడ సీఎం అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, త్రివేణి జిల్లా కమిటీ సభ్యులు చంద్రయ్య నాయకులు శంకర్. మల్లేష్. రమేష్. అశోక్. లక్ష్మణ్. శ్రీనివాస్. సత్యం.వై అరుణ. తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల ఆర్థిక పునరావాసం కోసం రూ.7.50 లక్షలు మంజూరు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ల శాఖ ఆధ్వర్యంలో 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి నాన్-బ్యాంక్ లింక్డ్ స్కీమ్ కింద వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం కిందజిల్లా స్థాయి కమిటీ ప్రతిపాదనలను పరిశీలించి, అర్హులైన (15) మందికి ఎంపిక చేసి, మొత్తం రూ. 7,50,000/- (ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) 100% సబ్సిడీగా మంజూరు చేయబడింది. ప్రతి లబ్ధిదారుడికి ఒక్క యూనిట్ చొప్పున సబ్సిడీ కింద మంజూరైంది. ఈ సందర్భంగా సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఎ పిఓ శ్రీమతి ఖుష్బూ గుప్తా తో



కలిసి లబ్ధిదారులకు ఉత్తర్వుల కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిల్కా పలువురు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా వికలాంగులు స్వయం ఉపాధి అవకాశాలను పొందే విధంగా ముందడుగు వేస్తారని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, ఆర్థికంగా ఎదిగేందుకు మంచి అవకాశమని, సూచించారు.



### ఆదర్శంగా నిలిచిన మండల పరిషత్

## అధికారులు, సిబ్బంది

**బెల్లంపల్లి, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ఏ ప్రభుత్వ కార్యాలయ సిబ్బందైనా వచ్చి తమ పని తాము చేసుకొని వెళ్లిపోతారే తప్ప కార్యాలయ పరిసరాల గురించి మాత్రం పట్టించుకోరు. లేదంటే పంచాయతీ కార్మికులకు చెప్పి పనులు చేయిస్తారు. కానీ మంచిర్యాల జిల్లా కాసిపేట మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది మాత్రం అందరికీ ఆదర్శంగా నిలిచారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలు అధికంగా పెరగడంతో ఎవరి కోసం వేచి చూడకుండా వారే స్వయంగా మొత్తం కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రంచేశారు. ఈ మేరకు అధికారులను, సిబ్బందిని ఎంపీవో శేఖ్ సఫ్దర్ అలీ అభినందించారు. శుభ్రంచేసిన వారిలో మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, అటెండర్లు రాజేశ్వరి, గణపతి ఉన్నారు.

### పాఠశాలలో ఖాళీ పోస్టుల

## భర్తీకి ఎమ్మెల్యేకు వినతి



**కెరమెరి, జూలై 7 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కెరిమెరి మండలం జరీ గ్రామ ఉప సర్పంచ్ షేక్ యూసుఫ్ సోమవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జరీ ఉర్దూ పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను వివరించారు. ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చారు. వెంటనే స్పందించి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

### బాధిత కుటుంబానికి

## జడ్పీ మాజీ చైర్మన్ పరామర్శ

**నార్నూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మహాగావ్ గ్రామంలో అనారోగ్యం చనిపోయిన కారోబార్ రాథోడ్ విష్ణు తల్లి పోరిబాయి ఇటీవల అనారోగ్యంతో చనిపోయింది. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన తెర్వీ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్ పాల్గొని పోరిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆడే సురేష్, ఏఎంసీ డైరెక్టర్ కైలాస్, మాజీ సర్పంచులు బానోత్ గజానంద్ నాయక్, రాథోడ్ రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, బంజారా నాయకులు పాల్గొన్నారు.



### బోనాల జాతర ఏర్పాట్లను

## పరిశీలించిన సీఐ



**రామకృష్ణాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

క్యాతన్‌పల్లిలోని 9వ వార్డులో ఈ నెల 20న జరిగే ఆషాఢ మాసం గాంధారి మైసమ్మ బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు సిఐ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాంధారి మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారి ఆలయం పరిసరాలను, ఏర్పాట్లను రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మైసమ్మ బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడు పరుపెల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, భీమ సుధాకర్, కందునూరి రాజన్న, మోగిలి కనుకయ్య, గుండా మల్లేష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్మార్పీఎస్

## ఆవిర్భావ దినోత్సవం

**రామకృష్ణాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

రామకృష్ణాపూర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ చౌరస్తాలో గల ఎంఆర్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాచర్ల సరేష్ మాట్లాడుతూ... 30 ఏళ్లుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కన్నూరి రాజేందర్, ఆరింద సతీష్, రేణిగుంట్ల పోశం, కాదాసి సంపత్, ఆర్ముల పోశం, సలిగొమ్ముల రమేష్, దాసరపు ఆగయ్య, రామిళ్ళ మల్లేష్, పూర్ణచందర్, కలువల శ్రీనివాస్, కలువల శంకర్, కనుకుట్ల సుభాష్, గట్టయ్య, స్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.






### కళాశాల విద్యార్థులు

## ఉన్నత లక్ష్యంతో చదవాలి

### కళాశాలను తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ కార్యదర్శి వెంకటేశ్వర్ రావ్

**ఖానాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ కార్యదర్శి వెంకటేశ్వర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించినారు. తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, నూతన అడ్మిషన్ల గురించి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసినారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతిరోజు కళాశాలకు హాజరుకావాలని, కళాశాలలో చెప్పిన పాఠాలను ఎప్పటివి అప్పుడే చదవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, అధ్యాపకులు సంతోష్ రెడ్డి, జాకబ్, బాపు తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో వనమహోత్సవం

**ఖానాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం వనమహోత్సవం నిర్వహించి పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆక్సిజన్ కావాలంటే మొక్కలు నాటి చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాలన్నారు. ప్రతి విద్యార్థి ఇంటిలో ఒక మొక్కను అమ్మతో కలసి నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,జాడి శ్రీనివాస్, శంకర్, షేక్ ఇమ్రాన్,బాదోల్ల రవికుమార్, రాపర్తి కిషన్ ప్రసాద్, విజయ్ కుమార్, జోగ్దండ్ లక్ష్మణ్ రావు, దొమ్మాట శోభారాణి,పడాల దీప్తి, చందన, సయ్యద్ ఫరాజ్,మహ్మద్ షఫీ, స్వప్న, గంగాధర్,సృజన, ఝాన్సీరాణి, ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.



### ప్రతిపక్షాల డిమాండ్ కాదు

## నాలుగు మండలాల ప్రజల కోరిక



**ఖానాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఖానాపూర్‌లో నిర్మించాలనేది ప్రతిపక్షాల డిమాండ్ కాదని, ఇది నాలుగు మండలాల ప్రజల డిమాండ్ అని జేఏసీ కన్వీనర్ నందిరామయ్య అన్నారు. 110 ఎకరాల స్థలంలో కొంత స్థలంను అక్రమంగా పట్టా చేసుకొని కబ్జా చేసిన వారిని శిక్షిస్తామని ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయము స్వాగతిస్తామని అన్నారు. తొందరగా సర్వే చేసి కబ్జాదారుల నుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని, ఆ స్థలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించాలన్నారు. మొదట నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు మంజూరి అయిన పాఠశాలను ఖానాపూర్ లోనే నిర్మించాలని, రెండవ పాఠశాలను ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మణరావు, శ్రీనివాస్, బీసీ రాజన్న, గంగారావు, కాశవేణీ ప్రణయ్ కుమార్, గౌరీకర్ రాజు, పుప్పాల ఉపేందర్, ఇర్ఫాన్, ఎడ్ల రాజేశ్వర్, గట్టు రాజేశ్వర్, రాజశేఖర్, అఖిల్, ప్రణీత్ తదితరులున్నారు.



# ఓటీటీలోకి 8 వసంతాలు..

ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో రూపొందిన విభిన్న ప్రేమకథా చిత్రం '8 వసంతాలు'. అనంతిక సనీల్‌కుమార్, రవితేజ దుగ్గిరాల, హను రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా జూన్ 20న థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో '8 వసంతాలు' సినిమా జూలై 11, 2025 నుండి అందుబాటులోకి రానుంది. కేవలం తెలుగులోనే కాకుండా, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. '8 వసంతాలు' ఒక అమ్మాయి జీవితంలో ఎదురయ్యే పరిస్థితులు, ప్రేమ, విరహం, కుటుంబ బంధాలు, వ్యక్తిగత ఆశయాలను ఆమె 19 నుండి 27 సంవత్సరాల వయస్సు వరకు సాగే ప్రయాణం ద్వారా వివరిస్తుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన సంగీతం, విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణలు. థియేటర్లలో మిశ్రమ స్పందన అందుకున్న ఈ చిత్రం, ఓటీటీలో మరింత మంది ప్రేక్షకులను చేరుకునే అవకాశం ఉంది. ప్రత్యేకించి, ఓటీటీ వెర్షన్ 2:1 ఆస్పెక్ట్ రేషియోలో వస్తుందని, ఇది ఇంటి వద్ద వీక్షకులకు మెరుగైన సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందని దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి తెలిపారు.




# కాంతార మూవీ డేట్ ఫిక్స్.. పోస్టర్ చూస్తే గూస్‌బంప్సే!

కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న ‘ కాంతార ఏ లెజెండ్ చాప్టర్ 1’ మూవీ విడుదల తేదీని మూవీ టీం ప్రకటించింది. నేడు రిషబ్ శెట్టి పుట్టిన రోజు సందర్భంగా ఓ పోస్టర్‌ను చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీన సినిమా విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చూస్తే.. భారీ యాక్షన్ సీన్స్‌తో తీసినట్లు తెలుస్తోంది. పోస్టర్ మాత్రం అదిరిపోయింది. ఈ పోస్టర్ ఇలా ఉంటే.. ఇంకా సినిమా గూస్ బంప్సే అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాంతార మూవీని కేవలం కన్నడలోనే మాత్రమే ముందుగా రిలీజ్ చేశారు. అక్కడ బిగ్గెస్ట్ హిట్ కావడంతో డబ్బింగ్ చేసి తెలుగు, హిందీ, తమిళ భాషల్లో రిలీజ్ చేశారు. దేశ వ్యాప్తంగా కూడా ఈ చిత్రం విజయం సాధించింది. దాదాపుగా రూ.300 కోట్లకు పైగానే రాబట్టింది. అయితే ఇప్పుడు ఈ సినిమాను ఏడు భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీలో రిలీజ్ చేస్తున్నారు. హోంబలే ఫిలిమ్స్ పతాకం మీద విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్నారు.



# తల్లిగా నటించడం గర్వంగా ఉంది

తెలుగమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ లో ఎక్కువ సినిమాలు చేసి అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఐశ్వర్య రాజేష్. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగు ఆడియన్స్ గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఐశ్వర్య ఆ సినిమాలో వెంకటేష్ కు భార్యగా, నలుగురు పిల్లల తల్లిగా నటించి మెప్పించారు. తాజాగా అమెరికాలో జరుగుతున్న తానా మహాసభలకు ఐశ్వర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ సినిమాలోని తన పాత్ర గురించి ఐశ్వర్య మాట్లాడారు. సినీ ఇండస్ట్రీలో ఉన్న స్టీరియోటైప్ క్యారెక్టర్ లను చేయడానికి తాను మొహమాటపడనని, కెరీర్లో తన క్యారెక్టర్ సెలక్షన్ గురించి, తాను ఎలాంటి పాత్రలను చేయాలనుకుంటున్నారో ఆమె ఈ సందర్భంగా మాట్లాడారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో ఐశ్వర్య నలుగురు పిల్లల తల్లిగా నటించిన సంగతి తెలిసిందే. ఐశ్వర్య వయసేమీ మరీ ఎక్కువ కాదు. ఈ ఏజ్ లో నలుగురు పిల్లల తల్లిగా నటిస్తే తర్వాత ఆఫర్లకు ఇబ్బందవుతేదేమోనని చాలా మంది ఇలాంటి పాత్రలు చేయడానికి అంతగా ఆసక్తి చూపెంచరు. కానీ ఐశ్వర్య మాత్రం ఆ పాత్రను ఒప్పకోవడమే కాకుండా ఆ పాత్రలో ఒదిగిపోయి సినిమా సక్సెస్ లో కీలక పాత్ర పోషించారు. యాక్టర్లకు వయసు పరిమితి ఉండదని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. మంచి నటిగా రాణించాలంటే ఎలాంటి క్యారెక్టర్‌నైనా చేయాల్సిందేనని, ఇలాంటి క్యారెక్టర్లు చేయడానికి వయసు అడ్డం కాదని, తాను చాలా సినిమాల్లో తల్లిగా నటించానని ఐశ్వర్య పేర్కొన్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో నలుగురు పిల్లలకు తల్లిగా నటించిన తాను, ఒకవేళ ఆ సినిమాకు పార్ట్2 ఉంటే తనకు ఆరుగురు పిల్లలుంటారని డైరెక్టర్ అనిల్ తనతో చెప్పారని తానా సభల్లో ఐశ్వర్య వెల్లడించారు. ఐశ్వర్య మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# చీరలో మెరిసిన సామ్..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అమెరికాలోని మిషగన్‌లో తీసుకున్న స్టన్నింగ్ లుక్స్‌లో ఉన్న ఫొటోలను షేర్ చేశారు. మిషిగన్ రాష్ట్రం డెట్రాయిట్‌లోని వీధుల్లో సామ్ డిఫరెంట్ శారీలో ఉన్న ఫొటోలను షేర్ చేయగా.. ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈమె సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు ఫొటోలు షేర్ చేస్తుంటారు. ఇటీవల అమెరికాలోని మిషగన్‌లో తీసుకున్న స్టన్నింగ్ లుక్స్‌లో ఉన్న ఫొటోలను షేర్ చేశారు. మిషిగన్ రాష్ట్రం డెట్రాయిట్‌లోని వీధుల్లో సామ్ డిఫరెంట్ శారీలో ఉన్న ఫొటోలను షేర్ చేయగా.. ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

## బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**లక్ష్మణచాంద, జూలై 7 (ప్రభాత సమాచారం)**

లక్ష్మణ్‌చాంద మండలం బోరీగావ్ గ్రామంలో బస్టాండ్ వెనక గల 3 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనంకు కేటాయించగా, కొందరు అధికార పార్టీకి చెందిన వ్యక్తులు రాత్రికి రాత్రి ప్రకృతి వనంలోని చెట్లను తొలగించి, కబ్జాకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న బీజేఎల్పీ నేత ఎమ్మె ల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సోమవారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులను ఆదేశించి కబ్జాకు పాల్పడ్డ వ్యక్తు లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మల్ సారంగాపూర్ లక్ష్మణచందా మండల కేంద్రంలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వివిధ గ్రామాల్లో పాఠశాలలు సందర్శించి మౌలిక సదుపాయాల కల్పన పై అధికారులకు సూచనలు చేశారు వివిధ పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కార్యక్రమ నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ

**నెన్నెల, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పలు అభివృద్ధి పనులును ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించడంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి ప్రముఖ పాత్ర పోషించారని గొల్లపల్లి మాజీ ఎంపిటిసి బొమ్మన హరీష్ గౌడ్ తెలిపారు. బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు అభినందన కార్యక్రమాన్ని సోమవారం కార్యాలయంలో నిర్వహించారు. నరేష్, విజయ లక్ష్మీ, సూపరింటెండెంట్ వీణ, శ్రీనాథ్‌తో కలిసి మాట్లాడారు.

## జీవో 282ను వెనక్కి తీసుకోవాలి



**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 282 ను వెనక్కి తీసుకోవాలని జేఏసీ కార్మిక సంఘాల నాయకులు కోరారు. సోమవారం మంచిర్యాల కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్ దీపకు వినతిపత్రం సమర్పించారు. కార్మికుల పని గంటలు 8 నుండి 10 గం, వరకు పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడులను అమలు చేసే దిశగా ముందుకు వెళుతోందన్నారు.

## సమ్మె నోటీసు అందజేత



**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సార్వత్రిక సమ్మె సమ్మె నోటీసును సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అందజేశారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకులు ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతో పర్యావరణానికి మేలు

**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మొక్కల పెంపకం ద్వారా పర్యావరణా నికి ఎంతో మేలు చేకూరుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్. డీఆర్టీవో దత్తరాం. ఇతర జిల్లా అధికారులతో మొక్కలు నాటారు.వన మహొత్సవంలో భాగస్వా ములై ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి. వాటిని సంరక్షించాలని కోరారు.



## త్యాగాలకు ప్రతీక మొహర్రం పర్వదినం



**బెల్లంపల్లి, జూలై 7 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలో సోమవారం రాత్రి మొహర్రం పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కులమతాలకతీతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని కన్నాలబస్తి, టేకులబస్తి, హనుమాన్ బస్తి, బూడిదిగడ్డ, నెంబర్ 2 ఇంక్లైన్ బస్తి, సుభాష్ నగర్, శాంతిఖని, శంషీర్ నగర్, రవీందర్ నగర్ లలో తొమ్మిది రోజుల పాటు చావడీల్లో పీరీలు కొలువుధీరాయి. నిర్వాహకులు చివరి రోజు పీర్ల చావడీల నుంచి తీసుకొచ్చి పట్టణంలోని బాజార్ ఏరియాలో ప్రదర్శించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. బజార్ ఏరియా భక్తులతో కిటకిటలాడింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల్ని భారీ ఎత్తున మోహరించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

## 'నైట్ వాచ్మెన్‌ను విధుల నుంచి తొలగించాలి'



**లక్షెట్టిపేట, జూలై 7 (ప్రభాత సమాచారం)**

కాలేజీ విద్యర్థులని కాలేజీకి వెళ్ళనివ్వకుండా పార్టీ మీటింగ్ లకు పంపుతూ రాజకీయ నాయకుల వద్ద డబ్బులు తీసుకుంటూ పబ్బం గడుపుకుంటున్న లక్షేటిపేట మోడల్ డిగ్రీ కాలేజ్ నైట్ వాచ్మెన్ శనిగారపు సన్నీని వెంటనే విధుల నుండి తొలగించాలని ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సిడం జంగుదేవ్ పటేల్ సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీడం జంగుదేవ్ పటేల్ మాట్లాడుతూ.. హాస్టల్ విద్యార్థుల్ని మభ్యపెట్టి డబ్బులు ఆశ చూపి క్యాటరింగ్ లకు సప్లై చేస్తున్నాడని అన్నారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలు అలవాటు చేస్తున్నాడన్నారు. అసలు నైట్ వాచ్ మెన్ డేలో కాలేజీలో ఏంఏం చేస్తున్నాడని డేలో కాలేజీలో ఏం పని? అక్కడున్న సీసీ కెమెరాల్లో క్లియర్ గా చూపిస్తుందన్నారు. మాట వినని విద్యార్థుల్ని బెదిరించడం భయపెట్టడం సన్నికి మామూలే.. ఓపెన్ ఎగ్జామ్ రాసే విద్యార్థుల దగ్గరి నుండి చందాలు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. అధికారులు విచారణ జరిపి సన్నీని విధుల నుండి తొలగించాలన్నారు.అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దీపక్, తుకారాం, ఉపాధ్యక్షులు, మోతిరాం, కోటేశ్వర రావు, తుడుం దెబ్బ అధ్యక్షులు త్రిమూర్తి పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లలకు నగదు జమ చేయాలని 21న చలో కలెక్టరేట్



**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ప్రతి మత్స్య సొసైటీ, జల వనరులకు సరిపడెంత ఉచిత చేప, రొయ్య పిల్లలకు మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చార్వక హాస్పిటల్లో మత్స్యకారుల జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనా చేప, రొయ్య పిల్లల విషయంలో నిర్దిష్టమైన ప్రకటన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎలాంటి టెండర్లు లేకుండా మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌సిడిసి, ఎన్‌ఎఫ్‌డిబి నిధులను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ మత్స్యకారులంతా జూలై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో 5 ఎకరాల స్థలం, రూ. 20 కోట్లతో ఆధునాతనమైన సౌకర్యాలతో హెూల్ సేల్ చేపల మార్కెట్ నిర్మించి వేలాది మంది మత్స్యకారులకు ఉపాధి కల్పించాలనీ కోరారు. జిల్లా కేంద్రంలో మత్స్యకారులకు ఎకరం స్థలం, రెండు కోట్లు కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, చెరువులు కుంటలు కబ్జాల నుంచి కాపాడి మత్స్యకారుల వృత్తి లక్షణ, ఉపాధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ నెల 21న జరిగే మత్స్యకారుల చలో కలెక్టరేట్ ల కార్యక్రమంలో వేలాది మంది మత్స్యకారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు, తుమ్మ రేణుక, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సంకె రవి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, ఎర్రోళ్ల రాజేష్, జనవరి నారాయణ, బోడంకి మహేష్, కంపల చంద్రయ్య, పిట్టల దశరథం, మంచర్ల రాజేందర్, గగ్గూరి రాజన్న, జిల్లాల శ్రీనివాస్, బోగుట వెంకటేష్, నాగుల మహేష్, పానెం రాజన్న, డోకే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### అర్జీలు స్వీకరించిన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదా రుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు.

## పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

### మంచిర్యాల డీసీపీ భాస్కర్

**శ్రీరాంపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

పెండింగ్ కేసులు త్వరగా పరిష్క రించాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆదేశించారు. సోమవారం ఆయన సీసీసీ-నస్పూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, నేరస్తుల అరెస్ట్, దర్యాప్తు, సాక్ష్యా ధారాల సేకరణ, చార్జిషీట్లు వేయడం పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తు వేగవం తం చేసి, నిందితులకు శిక్షలు పడేలా కోర్టులో సాక్ష్యాధారాలు సమర్పించా లన్నారు. దొంగతనాలు జరుగకుండా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖ అధికారులతో కలిసి చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయన పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, ఎస్ఐ ఉపేందర్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలి



**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)** జిల్లాలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల నిర్వహణపై అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, వివిధ మండలాల సమాఖ్య సభ్యులు, సెర్ప్ ఏపీఎంలు, డీపీఎంలతో సమీక్షా సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ వరకు ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, మహిళా సంఘాల సభ్యుల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. 8వ తేదీన ప్రతి మండలంలో మండల సమాఖ్య సభ్యులతో, 9న గ్రామ సమాఖ్య సభ్యులతో సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద బీమా, రుణ బీమా వర్తింపజేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వాహణ, చేపల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఐదు కోట్ల రూపాయలతో మహిళా శక్తి భవనాల నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 22 కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా రూ.20 లక్షల కమీషన్ వచ్చిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 446 అమ్మ ఆదర్శ పాఠశాలలో రూ.7.82 కోట్ల పనులను చేయడం ద్వారా మహిళా సంఘాల బలోపేతానికి చేయూత అందించామని వివరించారు. జిల్లా సంఘాల్లో నమోదు కాని మహిళలను గుర్తించి చేర్పించాలని, జిల్లాలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి నవిత, కోశాధికారి కుసుమ, గౌరవ అధ్యక్షురాలు శ్రీదేవి, మండల సమాఖ్య సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



## సీఎస్‌ను కలిసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)** హైదరాబాద్‌లోని సెక్రెటరియేట్‌లో తెలంగాణ సీఎస్ (చీఫ్ సెక్రటరీ) రామకృష్ణారావును ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నియోజకవర్గ సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆమె కోరారు.

## పాఠశాలకు టీవీ వితరణ



**ముథోల్, జూలై 7 (ప్రభాత సమాచారం)** ముథోల్ మండలంలోని బ్రహ్మన్ గావ్ గ్రామానికి చెందిన రాజుల రాధిక రఘునాథ్ విద్యార్థులకు దృశ్య శ్రావణిని అందజేశారు. ఈటీవీ ధర 25 వేల వరకు ఉంటుందని దాత వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సౌకర్యాలకు కలిగించాలని లక్ష్యంతో గ్రామస్తులు సైతం ముందుకు వచ్చి చేయూతనందిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో పలు వసతులు కల్పించడానికి తన వంతుగా కృషి చేస్తున్నారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ప్రోత్సహిస్తూ తమ వంతుగా విద్య వాలంటీర్లతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను విద్యను అందించడంలో కృషి చేస్తున్నారు. ఇటీవల 8మంది విద్యార్థులు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాయగా ఏడుగురు అర్హత సాధించారు.దీంతో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, మారుతిని గ్రామస్తులు అభినందించారు.

## పోడు రైతుల సమస్యలను పరిష్కరించండి



**కోటపల్లి, జూలై 7 (ప్రభాత సమాచారం)** పోడు రైతుల సమస్యలను పరిష్క రించాలని కోరుతూ సోమవారం ఐటీడీఏ ఏవో దామోదర స్వామికి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో ఆది వాసీ రైతులు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతు న్నారని వారికి ప్రభుత్వం ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు ఇచ్చిందన్నారు. పట్టాలు ఉన్నా అటవీ అధికారులు సాగు చేసుకోనివ్వకుండా రైతులను ఇబ్బందు లకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, చెన్నూరు మండల అధ్యక్షుడు జయలు, రాష్ట్ర నాయకులు మాంతయ్య,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ సర్టిఫికెట్ కోర్సు పూర్తి



**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)** మంచిర్యాలకు చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారిణి పులిశెట్టి శృతి పటియాలలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ హ్యాండ్ బాల్ సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసిందని హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంసుందర్ రావు, కనపర్తి రమేశ్ తెలిపారు. శృతి మూడు సీనియర్ నేషనల్లో, రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ఒక బంగారు పతకం సాధించిందని పేర్కొన్నారు. కర్రసాములోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో బంగారు పతకాలు సాధించిందని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు శృతిని అభినందించారు. అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్‌రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేశ్, కోశాధికారి అలుగువెల్లి రమేశ్ రెడ్డి, కోచ్ సువర్ణర్ అరవింద్ పాల్గొన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరతపై అనుమానాలు



**ఆదిలాబాద్ ప్రతినిధి, జూలై 7 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లాలో వానకాలం సాగు ఆశాజనకంగా ఉన్నా ఎరువుల కొరత వేధిస్తున్నది. ఈ సీజన్‌లో 5.85 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఇందులో పత్తి 4.4 లక్షల ఎకరాల్లో సాగైంది. వానకాలం సాగు కోసం 92 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల వినియోగం అవుతుందని అంచనా వేశారు. వీటిలో యూరియా 35 వేలు, కాంప్లెక్స్ ఎరువులు 36 వేలు, డీఏపీ 13 వేలు, ఎంవోపీ 7 వేలు, ఎస్ఎస్‌పీ 4 వేల మెట్రిక్ టన్నుల వినియోగం అవుతాయని గుర్తించారు. ఏప్రిల్ నుంచి ఎరువుల పంపిణీ ప్రారంభించారు. ప్రస్తుతం పత్తి పంటకు రైతులు డీఏపీని అధికంగా వినియోగిస్తారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు దుకాణాలకు డీఏపీ సరఫరా కావడం లేదని జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వ్యాపారులు తెలిపారు. దీంతో దుకాణాదారులు రైతులకు ప్రత్యామ్నాయ ఎరువులను విక్రయిస్తున్నారు. దీంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో 20-20-0-13 ఎరువులను కొనుగోలు చేస్తున్నారు.? ఈ ఏడాది వానకాలం సీజన్ రైతులకు అనుకూలంగా ఉంది. జూన్ మొదటి వారంలో వేసిన పత్తి విత్తనాలు మొలకెత్తాయి. పంటలకు అవసరమైన సమయంలో వర్షాలు పడుతుండడంతో పత్తి, సోయా, మక్క పంట ఎదుగుదల బాగా ఉంది. రైతులు పంటలు పెరగడానికి ఎరువులను వినియోగిస్తారు. ఈ సమయంలో జిల్లాలో ఎరువుల కొరత రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నది. గ్రామాల్లో ప్రాథమిక సహ కార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు, పట్టణాల్లో ప్రైవేటు డీలర్లు ఎరువులను విక్రయిస్తారు. రైతులకు అవసరమైన ఎరువులు దుకాణాల్లో లభించకపోవడంతో పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకున్నది. కొందరు వ్యాపారులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల భీంపూర్ మండలంలోని అందర్‌బంద్ వద్ద 222 బస్తాలతో ఉన్న యూరియా లారీని టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. కొందరు వ్యాపారులు రైతుల పేరిట ఎరువులను మహారాష్ట్రకు తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు తమకు సరిపడా ఎరువులను పంపిణీ చేసి పంటలు నష్టపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

**నార్నూర్‌లో యూరియా కోసం బారులు...**

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులు, మహిళలు బారులు తీరారు. 20 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని తెలియడంతో ఉదయం 5 గంటలకు వారు తరలివచ్చారు. సోమవారం మరో 50 మెట్రిక్ టన్నులు వస్తుందని సీఈవో అడే గణేశ్ తెలిపారు. సొసైటీ కేంద్రంలో ఉన్న 400 బ్యాగులు ముందు వరుసలో ఉన్నవారికే దొరికాయి. జిల్లా అధికారులు వెంటనే స్పందించి సరిపడా ఎరువులు అందించాలని కోరుతున్నారు.





## పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, మిషన్ భగీరథ ఈఈలతో పారిశుధ్యం, తాగు నీరు, వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మురుగు కాలువలను ప్రతీరోజు శుభ్రం చేయాలని, అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చి నీటినిల్వలను నివారించాలని, నీటి వనరులలో బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, బయోటెక్స్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. ప్రతీ మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి నిల్వ ఉన్న నీటిని పడవేయాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో సీతారాం, డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్, ఈఈ సిద్దిఖీ, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ధోని జన్మదిన వేడుకలు

**నిర్మల్, జూలై 7 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా మామడ మండలం కొరటికల్ గ్రామంలో టీం ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని జన్మదిన వేడుకలను తన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ భారత దేశానికి రెండు ప్రపంచ కప్‌లు అందించాడు అని ఆయన సేవలను గుర్తు చేశారు.



# నకిలి పత్రాలు సృష్టించిన ప్రభుత్వ ఉద్యోగుల అరెస్ట్




**- నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్‌ను విక్రయించిన ప్రభుత్వ ఉద్యోగులు**

**- ఒకట టౌన్‌లో కేసు నమోదు - వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

గతంలో నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ విక్రయించిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్‌కు చెందిన ఠాకూర్ రూపారాణి భర్త ఠాకూర్ రవీందర్ సింగ్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ విభాగంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసేవారు. ఈ క్రమంలో అతనికి కొండూరి గంగాధర్ అనే నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగి పరిచయమయ్యాడు. గంగాధర్ జిల్లా కేంద్రంలోని సర్వే నంబర్ 346, ప్లాట్ నంబర్ 179, అటెండర్స్ కాలనీలోని ఎంప్లాయిమెంట్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దేవల్ల గోవర్ధన్ పేరు మీద ఒక ప్లాటు అమ్మకానికి ఉందని రవీందర్ సింగ్‌కు తెలిపాడు. నిజానికి ఈ ప్లాటు 1996లో ప్రభుత్వం తహసీల్దార్ ద్వారా అమీరుద్దీన్ అనే వ్యక్తికి కేటాయించినట్లుగా రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. అయితే 2006లో రూపారాణి, ఆమె భర్త ఆ ప్లాటుకు కె. గంగాధర్, డి.గోవర్ధన్ సమక్షంలో రూ.65 వేలు చెల్లించారు. 2006 నవంబర్ 10న కె. గంగాధర్ మధ్యవర్తిత్వం వహించి దేవల్ల గోవర్ధన్‌తో అమ్మకపు ఒప్పందం చేయించాడు. తరువాత రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నంబర్ 4433/06 ప్రకారం రూపారాణి పేరు మీద ప్లాటు రిజిస్టర్ అయింది. రుపారాణి భర్త ఠాకూర్ రవీందర్ సింగ్‌కు బదిలీ కావడంతో వారు నిర్మల్‌కు మారారు. ఆదిలాబాద్‌కు వచ్చినప్పుడల్లా తమ ప్లాటును చూసుకునేవారు. అయితే ఇటీవల ఆ ప్లాటు వాస్తవానికి అమీర్ ఖాన్ కుమారుడు అహ్మద్ ఖాన్‌కు చెందినదని గుర్తించారు. నకిలీ పట్టా పత్రా లను అసలు పత్రాలుగా చూపించి తమను మోసం చేశారని బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ పోలీసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించిన మరింత సమాచారం దర్యాప్తు పూర్తయిన తర్వాత వెల్లడిస్తామని పోలీసులు పేర్కొన్నారు. ఇదివరకే ఆదిలాబాద్ ఒకటవటౌన్ పోలీస్ స్టేషన్‌లో కొండూరి గంగాధర్‌పై కేసు నమోదైందని, రిమాండ్‌కు తరలించామని తెలిపారు. ఈ కేసులో ప్రస్తుతం కె.గంగాధర్, డి.గోవర్ధన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.



## నేషనల్ హైవే సిబ్బంది నిర్లక్ష్యం

**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఎన్‌హెచ్ -369 రోడ్డుపై బూరుగుడా సమీపంలో సోమవారం లారీ ప్రమాదం జరిగినా, డీబీఎల్ సంస్థ సిబ్బంది, అధికారులు స్పందించలేదు. ఏమర్జెన్సీ టెలిఫోన్, టోల్ ఫ్రీ 1033కు ఫోన్ చేసి సమాచారం అందించినా వారి వద్ద నుంచి ఎటువంటి సహాయం అందలేదని బాధితులు వాపోయారు. టోల్ గేట్‌ల రుసుము వసూలు చేస్తారు కానీ ప్రమాదాలు జరిగినప్పుడు పట్టించుకోరని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన క్రేన్ లేదని డీబీఎల్ సంస్థ నిరాకరించడంతో, ప్రైవేట్ క్రేన్ అద్దెకు తెచ్చి లారీని తొలగించారు. అధికారులు వెంటనే స్పందించి, రహదారిపై సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

## యువకుడి ఆత్మహత్య

**కుభీర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పార్డి (బి) గ్రామానికి చెందిన తోట రమేష్ (34) మద్యం వ్యసనంతో బాధపడుతూ ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని ఎస్సై ఏ. కృష్ణారెడ్డి వెల్లడించారు.వివరాల ప్రకారం.. రమేష్ కొంతకాలంగా మద్యం కు బానిసై పోయాడు. ఏ పని చేయకుండా మద్యం మత్తులోనే కాలం గడిపేవాడు. కుటుంబాన్ని పట్టించుకోకుండా ఉన్న అతను చివరకు ఇంట్లోనే ఉరివేసుకుని జీవితాన్ని ముగించుకున్నాడు. అతడికి భార్య సంగీత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంఘటనపై భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## రిటైర్డ్ సీఐ హఠాన్మరణం



**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రంగినేని మనిషా తండ్రి, రిటైర్డ్ సీఐ లచ్చన్న సోమవారం ఉదయం హఠాన్మరణం చెందారు. 1980లో ఏఆర్ కానిస్టేబుల్గా పోలీసు శాఖలో చేరిన ఆయన 1999లో ఆదిలాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా, 2011లో వాంకిడి సీఐగా బాధ్యతలు చేపట్టారు. 2014లో ఉద్యోగ విరమణ పొందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్లో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లు శ్రీరామ్ ఈ నెల మూడో తేదీన ఇంటికి తాళం వేసి స్వగ్రామానికి వెళ్లాడు. సోమవారం శ్రీరామ్ ఉంటున్న కాలనీకి చెందిన జుబేర్ అనే వ్యక్తి ఫోన్ చేసి మీ ఇంటి తలుపులు తెరచి ఉన్నాయని సమాచారం అందించాడు. దీంతో ఇంటికి వచ్చిచూడగా.. తాళం పగులగొట్టి, బీరువాలో ఉన్న రూ.పది వేల, రెండు తులాల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## కుక్కల దాడిలో 15 గొర్రెల మృతి



**లోకేశ్వరం, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గడ్‌చాందా గ్రామంలో కుక్కల దాడితో ఓ రైతుకు భారీ నష్టం జరిగింది. గ్రామానికి చెందిన ఏరోళ్ల భోజన్నకు చెందిన గొర్రెల మందపై రాత్రివేళ కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రెలు మృతి చెందాయి. భోజన్న తెలిపిన వివరాల ప్రకారం, ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం తన గొర్రెలను మేతకు తీసుకెళ్లి, రాత్రి ఇంటికి తీసుకొచ్చి కొట్టంలో ఉంచాడు. అయితే అర్ధరాత్రి సమయంలో జాతి కుక్కలు దాడి చేయడంతో పందొమ్మిది గొర్రెలు అక్కడికక్కడే మరణించాయి. మృత గొర్రెల విలువ దాదాపు రూ.1.5 లక్షలు ఉంటుందని తెలిపారు. తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యానని, ప్రభుత్వం ఆదుకోవాలని భోజన్న వేడుకున్నారు.

### టాస్క్ ఫోర్స్ సిబ్బంది పేరిట

## రూ. 50 లక్షల లూటీ

**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)**

దాతృత్వం ముసుగులో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడితో ఇద్దరు వ్యక్తులు నగదు పంచుకుంటుండగా.. గుర్తుతెలియని వ్యక్తులు టాస్క్‌ఫోర్స్ పోలీసులమని చెప్పి రూ.50 లక్షలతో పారిపోయిన ఘటన మలక్పేట ఠాణా పరిధిలో వెలుగుచూసింది. ఇన్స్పెక్టర్ పిడమర్తి నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల ప్రాంతానికి చెందిన విజయకుమార్ సేవారత్ ట్రస్టు నిర్వాహకుడు. స్థానికులైన నరేందర్, శ్రీకాంత్లు.. అతడి వద్దకు వచ్చి తాము ఓ పరిశ్రమ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారు. తమ వద్ద రూ.6 కోట్ల నల్ల ధనం ఉందని, ట్రస్టు సేవలు బాగున్నాయని.. రూ.కోటి విరాళం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఇస్తామని నమ్మించారు. అందులో రూ.50 లక్షలు తమకు ఇవ్వాలని షరతు విధించగా, విజయ్ కుమార్ అంగీకరించాడు. శుక్రవారం రాత్రి మూసారాంబాగ్లో విజయ్ కుమార్ వద్దకు నవీన్, సోను అనే వ్యక్తులు వచ్చి రూ.50 లక్షలు ఇస్తుండగా.. గుర్తుతెలియని వ్యక్తులు ముగ్గురు వచ్చి టాస్కోర్స్ పోలీసులమని నగదుపై ఆరా తీశారు. విజయ్ కుమార్ను బెదిరించి నగదు ఉన్న బ్యాగు, నవీన్, సోనులను తీసుకుని వచ్చిన వాహనంలోనే వెళ్లిపోయారు. విజయ్ కుమార్ మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య

**మందమర్రి, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీలో సోమవారం ఓ విషాదకర ఘటన చోటు చేసుకుంది. జీవితంపై విరక్తితో కటకం శ్రీనివాస్ (45) అనే వ్యక్తి తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీనివాస్ గతంలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. అయితే సుమారు 15 ఏళ్ల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుండి శారీరకంగా పనులు చేయలేని స్థితిలోకి చేరిన శ్రీనివాస్, మానసికంగా కూడా బలహీనతకు లోనయ్యాడు. ఈ నేపథ్యంలో మద్యానికి బానిసై జీవితం పట్ల విరక్తి చెందాడు. సోమవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య రమ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### పోచమ్మ విగ్రహాన్ని

## ధ్వంసం చేసిన దుండగులు



**తాండూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అచ్చలాపూర్ గ్రామ పంచాయతీ పరిధి కొమ్ముగూడెంలో ఆదివారం రాత్రి పోచమ్మ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామం సమీపంలోని చెరువు కట్ట దగ్గర చెట్టు కింద పోచమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. ఆలయంలో పోచమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు గ్రామస్థులు ఏర్పాట్లు చేసుకుంటుండగా రాత్రి విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



### విషపు మొక్కలు తిని

## 70 గొర్రెలు మృత్యువాత

**పెంచికల్‌పేట్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని లోడుపల్లి శివారులో విషపు మొక్కలు తిని 70గొర్రెలు మృత్యువాత పడ్డాయి. కౌటాల మండలంలోని శీర్షా గ్రామానికి చెందిన లీలయ్య, శంకర్, భీరయ్య గొర్రెలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మూడు రోజుల క్రితం పెంచికల్‌పేట్ మండలంలో గొర్రెలను మేపటానికి వలస వచ్చారు. సోమవారం పంచపూల మొక్కలను తిన్న 70 గొర్రెలు మృతి చెందాయి. యజమానులు ఇచ్చిన సమాచారంతో పశువైద్యాధికారి రాకేష్ తీవ్ర అస్వస్థతకు గురైన గొర్రెలకు చికిత్స అందించారు. గొర్రెలు చనిపోవ డంతో ఉపాధి పోయిందని ప్రభుత్వం ఆదు కోవాలని యజమానులు కోరుతున్నారు.

### గుర్తు తెలియని వాహనం

## ఢీకొని యువకుడి మృతి

**వాంకిడి, జూలై 7 (ప్రభాత సమాచారం)**



ఖీర్డి గ్రామానికి చెందిన నానివేణి గణేష్ (30) గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. గణేష్ వాంకిడిలో బైక్ మెకానిక్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి పనులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వెళ్తున్న సమయంలో టోల్‌ప్లాజా సమీపంలో అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం అతడి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలవడంతో గణేష్ రక్తస్రావంతో స్పృహ కోల్పోయాడు. స్థానికులు గమనించి వెంటనే అంబులెన్స్‌లో ఆసిఫాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించినా, ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. గణేష్‌కు భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఈ దుర్ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# మలబద్ధకానికి చక్కటి ఆహారం

ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్

ఆధునిక జీవనశైలిలో చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మలబద్ధకం ఒకటి. ప్రతిరోజూ ఉదయం సాఫీగా విరేచనం కాకపోవడం రోజంతా చికాకుగా, అసౌకర్యంగా అనిపించేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, తలనొప్పి, వికారం వంటి అనేక ఇతర అనారోగ్యాలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యకు ప్రధాన కారణం సరైన పోషకాహారం, ముఖ్యంగా ఫైబర్ (పీచుపదార్థం) తీసుకోకపోవడమేనని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే, ఈ సమస్యకు మన వంటగదిలోనే సులభమైన పరిష్కారం ఉంది. ఫైబర్ అధికంగా ఉండే కొన్ని రకాల కూరగాయలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాంటి ఐదు ముఖ్యమైన కూరగాయల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



### 1. పాలకూర



పాలకూరలో ఆరోగ్య ప్రయోజనాలు అపారం. ఇందులో కరగని ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలానికి బరువును జోడించి, ప్రేగుల ద్వారా వేగంగా కదిలేలా సహాయపడుతుంది. అంతేకాకుండా, పాలకూరలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, విరేచనాన్ని సులభతరం చేస్తుంది. పాలకూరను పచ్చిగా సలాడ్లలో, వండిన కూరగా లేదా స్మూతీలలో కలిపి తీసుకోవచ్చు.

### 2. బ్రొకోలీ

బ్రొకోలీని ఒక 'సూపర్‌ఫుడ్'గా పరిగణిస్తారు. ఇందులో పోషకాలతో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా, ఇందులో ఉండే కరగని ఫైబర్ శరీరంలోని వ్యర్థాలను వేగంగా బయటకు పంపడంలో సహాయపడుతుంది. బ్రొకోలీ తినడం వల్ల ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణక్రియకు చాలా అవసరం. బ్రొకోలీని ఆవిరిపై ఉడికించి లేదా వేయించి భోజనంలో చేర్చుకోవచ్చు.

### 4. చిలగడదుంప

రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చిలగడదుంపలు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో కరిగే, కరగని ఫైబర్ రెండూ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మలాన్ని మృదువుగా చేసి, సాఫీగా బయటకు వెళ్లేలా చేస్తాయి. చిలగడదుంపలలో నీటిశాతం కూడా అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ హైడ్రేట్‌గా ఉంటుంది. విటమిన్లు ఎ, సి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని ఉడికించి, కాల్చి లేదా కూరగా వండుకుని తినవచ్చు.

### 4. క్యారెట్



సంవత్సరం పొడవునా లభించే క్యారెట్‌లో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. కరగని ఫైబర్ మలానికి బల్క్‌ను చేరిస్తే, కరిగే ఫైబర్ నీటిని పీల్చుకుని మలాన్ని మృదువుగా చేస్తుంది. దీంతో విరేచనం సులభంగా అవుతుంది. క్యారెట్లలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మొత్తం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిని పచ్చిగా లేదా సూప్‌లు, సలాడ్లలో చేర్చుకోవచ్చు.

### 5. క్యాబేజీ

క్యాబేజీలో ఫైబర్, నీటిశాతం రెండూ ఎక్కువగా ఉంటాయి. ఈ రెండింటి కలయిక ప్రేగుల కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఫైబర్ మలానికి బరువు చేరిస్తే, నీటిశాతం మలాన్ని మృదువుగా ఉంచుతుంది. క్యాబేజీలోని యాంటీఆక్సిడెంట్లు జీర్ణవ్యవస్థలో వాపును తగ్గించడానికి కూడా సహాయపడతాయి. క్యాబేజీని సలాడ్లు, సూప్‌లు లేదా కూరల రూపంలో తీసుకోవడం ద్వారా ఫైబర్ లోపాన్ని అధిగమించవచ్చు.




## పని గంటల భారాన్ని తగ్గించాలి

నిర్మల్, జూలై 7 (ప్రభాత సమాచారం)

కార్మికులకు పని గంటల భారాన్ని తగ్గించాలని, వేతనాలు పెంచాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించి ఈ నెల 9న నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు భద్రత లేబర్ కోడ్ చట్టాల రద్దు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె నిర్వహిస్తున్నామని ఇందులో అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ గంగన్న ఘఫూర్ సుజాత లలిత ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీలో కౌన్సెలింగ్ షురూ

ముథోల్, జూలై 7 (ప్రభాత సమాచారం)

2025-26 విద్యాసంవత్సరానికి గానూ బాసర ఆర్జీయూకేటీ, మహబూబ్నగర్ కేంద్రాల్లో ప్రవేశానికి సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎసీ ప్రొఫెసర్ మురళీధర్‌తో కలిసి సంగారెడ్డి జిల్లా కామోల్ గ్రామానికి చెందిన మొదటి ర్యాంక్ సాధించిన గడ్డం వర్షికకు తొలి అడ్మిషన్ పత్రాన్ని అందజేశారు. ఈ ఏడాది మొత్తం 1,690 మందికి ప్రవేశాలు కల్పించనుండగా ప్రతీరోజు 564 మంది విద్యార్థు లను కౌన్సెలింగ్‌కు పిలుస్తున్నామని అధికారులు తెలిపారు. సోమవారం 500 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు కన్వీనర్‌గా డా.చంద్రశేఖర్, కో-కన్వీనర్లుగా డా. దేవరాజు, హరికృష్ణ, సభ్యులుగా విట్టల్, భవ్సింగ్ వ్యవహరిస్తున్నారు. విశ్వవిద్యాలయ పీఆర్వోగా విజయ్ కుమార్ పాల్గొన్నారు. గైర్హాజరైన విద్యార్థుల స్థానాలను వెయిటింగ్‌లిస్టు ఆధారంగా భర్తీ చేయనున్నట్లు తెలిపారు.



## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన కేంద్ర బృందం

మందమర్రి, జూలై 7 (ప్రభాత సమాచారం)

మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పలు పనులను కేంద్ర బృందం తనిఖీ చేసింది. సోమవారం మండలంలోని బొక్కలగుట్ట, పులిమడుగు, అందుగుల పేట, సారంగపల్లి, శంకర్ పల్లి, చిర్రకుంట, ఆదిల్ పేట, మామి డిగట్టు, పొన్నారం, వెంకటా పూర్ గ్రామపంచాయతీలలో 2023, 2024 సంవత్సరాలలో చేపట్టిన పలు పనులను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. భూగర్భ జలవనరుల శాఖ అధికారి(సైంటిస్ట్) కె రాంబాబు ఆధ్వర్యంలో మండలంలోని 10 గ్రామపంచాయతీ లను మూడు బృందాలుగా విభజించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో చేపట్టిన నీటి కుంటలు, ఇంకుడు గుంతలు, మినీ కుంటలు తదితర భూగర్భ జలాలకు సంబంధించిన పనులను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, డిఆర్డిఏ కార్యాల యం అధికారులు మధు, కుమార్, ఏపీఓ రజియా సుల్తానా, సదానందం, మధు, ఈసీ మధు, టిఏ రాజమల్లు, కుమార్, తిరుమల్ గౌడ్ గారు , ఫీల్డ్ అసిస్టెంట్లు చెట్టి సత్య నారాయణ, లింగాల రాజేంద ర్, భూక్యా భూమా, ఈద లింగయ్యలు పాల్గొన్నారు.



## నేరడిగొండ ఎస్సైగా ఇమ్రాన్

నేరడిగొండ, జూలై 7 (ప్రభాత సమాచారం)




నేరడిగొండ ఎస్సైగా ఇమ్రాన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఎస్సైగా పనిచేసిన శ్రీకాంత్ గుడిహత్నూర్ కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టూటౌన్ నుంచి బదిలీపై నేరడిగొండ పోలీస్ స్టేషన్‌కు వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. శాంతిభద్రతలను కాపాడేందుకు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని ఇమ్రాన్ కోరారు.

## అతిథి ఉపాధ్యాయులకు 10న ఇంటర్వ్యూ

మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)

మంచిర్యాల జిల్లాలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలల్లో తాత్కాలిక పద్ధతిలో బోధించేందుకు అతిథి అధ్యాపకుల నియామకానికి ఈ నెల 10న గురువారం డెమో, ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంజేపీ గురుకులాల ఉమ్మడి జిల్లా కన్వీనర్ పేరు శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆం గ్లమాధ్యమంలో తెలుగు (జనరల్-1, జేఎల్ జనర ల్-1), హిందీ(మహిళ-1), ఇంగ్లిష్ (జనరల్-1), గణితం(జనరల్-1, మహిళ-2, జేఎల్ జనరల్-1), సోషల్ (జనరల్-1), జువాలజీ(జేఎల్ మహి ళ-1, జేఎల్ జనరల్-1), ఎకనామిక్స్ (జేఎల్ మహి ళ-1), కామర్స్(జేఎల్ జనరల్-1) సబ్జెక్టులు భోధించుటకు అర్హులైన అభ్యర్థులు సంబంధిత సబ్జె క్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ), బీఈడీ పూర్తి చేసి ఉండాలన్నారు. టెట్ అర్హత కలిగి ఉన్న అభ్యర్థులు జిల్లాలోని లక్సెట్టిపేట బాలుర పాఠశాల, ఎంజేపీ పాఠశాలలో ఉదయం 9 గంటలకు తమ పూర్తి బయోడేటా, విద్యార్హతల జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

## నిర్మల్ ఐటీఐకి ఎక్సలెన్స్ అవార్డు

నిర్మల్, జూలై 7 (ప్రభాత సమాచారం)

జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఐటీఐ రాష్ట్రంలోనే ఉత్తమ కళాశాలగా ఎక్సలెన్స్ అవార్డు అందుకుంది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఉత్తమ కళాశాలగా ఎంపిక చేశారు. హైదరాబాద్‌లో రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సోమవారం పురస్కారాన్ని ప్రిన్సి పాల్ కృష్ణమూర్తికి ప్రదానం చేశారు.




## సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండాలి

ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)



సింగరేణి పరిధిలో పరిష్కరించే డిమాండ్లు లేనందున ఈ నెల 9న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంస్థ ఉద్యోగులు దూరంగా ఉండాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్రెడ్డి అన్నారు. గోలేటి టౌన్షిప్లోని జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జాతీయ కార్మిక సంఘాలు ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వగా, ఈ సమ్మెలో అధికశాతం డిమాండ్లతో సింగరేణి కార్మికులకు ఏ మాత్రం సంబంధం లేదని తెలిపారు. సంస్థ పరిధిలో లేని సమస్యల కోసం సమ్మెకు వెళ్లడం సరికాదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తితోపాటు ఓబీ వెలికితీతలో వివిధ కారణాలతో వెనుకబడి ఉన్నామని పేర్కొన్నారు. జూలై, ఆగస్టులో వర్షాల ప్రభావంతో ఓసీపీల్లో ఉత్పత్తికి తీవ్ర అంతరాయం కలగనుందని, వార్షిక లక్ష్య సాధనకు కార్మికులు సహకరించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఒక రోజు రూ.76 కోట్ల ఉత్పత్తి జరుగుతుందని, కార్మికులు వేతనాల రూపంలో రూ.13.07 కోట్లు నష్టపోతారని ఆయన తెలిపారు. సమావేశంలో డీజీఎం ఐఈడీ ఉజ్వల కుమార్ బెహేరా, డీవైపీఎం రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ముందుకు సాగని ఆర్‌వోబి



- ఎక్కడి పనులు అక్కడే..
- భూ సేకరణ నిధుల విడుదలలో జాప్యం
- వాహనదారుల ఇబ్బందులు
- త్వరగా పూర్తయ్యేలా చూడాలంటున్న ప్రజలు

**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని రైల్వే క్రాసింగ్ వద్ద వాహనదారుల ఇబ్బందులను తొలగించడంతోపాటు ట్రాఫిక్ సమస్య నివారణ కోసం చేపట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల్లో జాప్యం జరుగుతున్నది. ఆర్‌వోబీ పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.97.20 కోట్ల అంచనాతో చేపట్టాయి. ఇందులో రాష్ట్రం వాటా రూ.57.20 కోట్లు, కేంద్రం వాటా రూ.39.49 కోట్లుగా నిర్ణయించారు. వంతెన పొడువు 931.825 మీటర్లు. మూడేండ్ల కిందట పనులు ప్రారంభమయ్యాయి. రైల్వేట్రాక్ భాగంలోని పనులను రైల్వేశాఖ, మిగతా పనులను రోడ్లు భవనాల శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వంతెన నిర్మాణంలో భాగంగా స్పిన్నింగ్ మిల్లు క్రాసింగ్ నుంచి వరకు 30 పిల్లర్లు వేసి స్లాబులు పూర్తి చేశారు. ఎల్ఐసీ కార్యాలయం వైపు 220.512 మీటర్ల వంతెన నిర్మించాల్సి ఉండగా.. భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నిలిచాయి. వాహనదారుల ఇబ్బందులు

తాంసి బస్టాండ్ వద్ద రైల్వే కింద వంతెనను రూ.20 కోట్లతో నిర్మించాల్సి ఉంది. వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయం నుంచి పంజాబ్ చౌరస్తా వరకు 292 మీటర్ల పనులు జరగాలి. వంతెన పనుల నిర్మాణంలో భాగంగా రోడ్డుకు రెండు పక్కల ఉన్న ప్రైవేటు దుకాణాలకు అధికారులు మార్కింగ్ చేశారు. వీరికి పరిహారం రూ.11 కోట్లు చెల్లించాల్సి ఉండగా.. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు.పట్టణంలోని రెండు రైల్వే క్రాసింగ్‌లు తాంసి బస్టాండ్, స్పిన్నింగ్ మిల్లు వద్ద ఉన్నాయి. జిల్లా కేంద్రానికి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లతోపాటు గూడ్స్ ట్రెయిన్‌లు వస్తుంటాయి. దీంతో రోజు 20 నుంచి 30 సార్లు గేటు పడుతుంది. ఆదిలాబాద్ పట్టణంతో తాంసి, తలమడుగు, భీంపూర్ మండలాలు, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు రైల్వే క్రాసింగ్‌లు దాటాల్సి వస్తున్నది. తరచుగా గేటు పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే సిబ్బంది, విద్యార్థులు, అంబులెన్స్‌లు నిలిచిపోవాల్సి వస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదిలాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు తొందరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## గురుపూర్ణిమ వేడుకలను జయప్రదం చేయండి

**నిర్మల్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ గండి రామన్న దత్త సాయిబాబా ఆలయంలో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకలకు దేవాదాయ ధర్మదాయ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ గంగోని భూరజ్, కార్యనిర్వాహణ అధికారి రమేష్ తెలిపారు. సోమవారం ఆలయంలో వేడుకల ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించారు. ఈనెల 8వ తేదీన గురు పౌర్ణమి ఉత్సవాలు, అఖండ సాయి నామం భజన ప్రారంభమవుతుందని 9వ తేదీ మంగళ స్నానం, అర్చన, 10వ తేదీ పౌర్ణమి రోజున బాబా విగ్రహానికి అభిషేకాలు తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు

**నార్నూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నార్నూర్ ఎస్సై అఖిల్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని గంగాపూర్ గ్రామ సమీపం వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.



# మాదకద్రవ్య రహిత సమాజం కోసం పాటుపడాలి






ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు పాటు పడాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచించారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని బురదగూడ గ్రామంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ, వాటి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మాదక ద్రవ్యాల వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్స్ బారిన పడి యువత జీవితాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డిఎస్పీ రామానుజం, రూరల్ సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్సై సందీప్, గ్రామస్థులు పాల్గొన్నారు.

**విలేజ్ ఆఫీసర్ కార్యక్రమం ప్రారంభం..**

బురదగూడ గ్రామంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్ గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతీ గ్రామానికి ఒక పోలీసును నియమించి గ్రామం యొక్క పూర్తి బాధ్యత వహిస్తాడన్నారు. గ్రామపోలీసు అధికారి గ్రామస్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడన్నారు.

**మాదకద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయి..**

మాదకద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని యువత వాటికి దూరంగా ఉండాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పోలీసు మిత్ర కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం న్విహించారు. కార్యక్రమంలో ఎస్సై అనిల్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల, ఏఎస్సై ప్రభాకర్ పాల్గొన్నారు. కెరమెరి మండలంలోని గోయగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రకాష్ పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షా కిట్లతో ప్రమాదాల నివారణ

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 7 (ప్రభాత సమాచారం)**

గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షా కిట్ల ద్వారా 80శాతం వరకు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం లతో కలిసి గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమంలో భాగంగా కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేస్తుందని తెలిపారు. కాటమయ్య రక్షా కిట్ల ద్వారా 80 శాతం వరకు ప్రమాదాలు తగ్గాయని, కాటమయ్య రక్షా



కిట్లపై శిక్షణ పూర్తి చేసుకొని అర్హత పొంది 19 మంది గౌడ కులస్తులకు కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గౌడ కులస్తులు కాటమయ్య రక్షా కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆబ్కారీ- మద్యనిషేధ శాఖ సి.ఐ. సమ్మయ్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సురేష్, నరేష్, శ్రీధర్ అధికారులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్లకు కేజీ వీల్స్ వాడొద్దు

**జన్నారం, జూలై 7 (ప్రభాత సమాచారం)**

ట్రాక్టర్లకు కేజీ వీల్స్ వాడితే చర్యలు తీసుకుంటామని జన్నారం మండల ఎస్సై గొల్లపల్లి అనూష హెచ్చరించారు. సోమవారం మాట్లాడుతూ ట్రాక్టర్లకు కేజీ వీల్స్ బిగించి రోడ్లపై తిప్పడం వల్ల రోడ్లు పాడయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. రోడ్లను కేవలం ప్రజా అవసరాల నిమిత్తం పంపించడం జరుగుతుందని కేజీవీల్స్ వినియోగించడం వల్ల వాటికి నష్టం వాటిల్లుతుందన్నారు. ట్రాక్టర్ వీల్స్‌కు తొడుగులు బిగించాలని ఆమె కోరారు.



# వనమే మనం.. మనమే వనం





**పచ్చదనాన్ని పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం**
**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

మానవ మనుగడకు చెట్లే జీవనాధారమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని టీటీడబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచే లక్ష్యంతో పాటు అటవీ విస్తీర్ణాన్నీ పెంచి, పర్యావరణ స్థిరత్వాన్ని అందించడానికి చెట్లను నాటడం జరుగుతుందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలంటే చెట్లు చాలా ముఖ్యమని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాల చుట్టూ మొక్కలను నాటాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ,ప్రవేటు కార్యాలయాల,పాఠశాల ఆవరణలో రకరకాల మొక్కలను నాటాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి సారించాలని అన్నారు. శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. లక్ష్య సాధనతో చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధికి**

# నిధులు కేటాయించాలి

**డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి**



**ఆసిఫాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యే క నిధులు కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే కోవలక్ష్మి కోరారు. సోమవారం సెక్రటేరియట్‌లోని ఉప ముఖ్యమంత్రి ఛాంబర్‌లో భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే పలు సమస్యల ను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. నూతనంగా ఏర్పడిన ఆసిఫాబాద్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందించాల ని కోరారు. నియోజకవర్గంలోని పలు ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆమె తెలిపారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళండి జనాల్లోకి వెళ్ళండి
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టండి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**జన్నారం, జూలై 7 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలోని ఆర్ఆర్ఎస్ ఫంక్షన్ హాలులో జన్నారం, దస్తురాబాద్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బిఆర్ఎస్ 10ఏళ్ళ పాటు అధికారంలో ఉండి ప్రజలకు చేసిన అభివృద్ధి గోరంత, చెప్పేదేమో కొండంతా అని, ప్రజలెవరూ ఆసత్య ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. గత ప్రభుత్వ హయంలో కేసీఆర్ చేసిన పాపం వల్లే నేడు రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. అందరికీ రేషన్ కార్డులు అందించి ఉంటే నేడు రైతులకు 2లక్షల వరకు రుణమాఫీ అయ్యేదని చెప్పారు.బీజేపీ ప్రభుత్వం యూరియా సరైన రీతిలో సప్లై చేయకుండా కొరతను సృష్టించి రైతులకు తీవ్రం అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 వందల యూనిట్ల ఉచిత కరెంటు,10 లక్షల ఆరోగ్య భీమా, 500రూపాయలకు గ్యాస్, మహి ళలకు వడ్డీ లేని రుణాలు,అదే విధంగా గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనుల ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చే యాలని, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. అటవీ శాఖ మొత్తం కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉందని, ప్రజలు అటవీ శాఖతో అనేక ఇబ్బందులను ఎదురుకుంటున్నారని,బీజేపీ ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.నా ప్రాంతంలో మత కల్లోలాలను సృష్టించే ప్రయత్నం చేస్తే సహించబోనని తేల్చి చెప్పారు. భారత దేశం భిన్న సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని,మత విద్వేషాలను రెచ్చగొట్టే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే బీజేపీ పార్టీలో ఉన్న యువత న్యాయం వైపు నిలబడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కాంగ్రెస్ పార్టీ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. జన్నారం, దస్తురాబాద్ మండలాల నాయకులున్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



**బుద్ధుడి బోధనలతో**

# సమాజంలో శాంతిస్థాపన

**ఇంద్రవెల్లి, జూలై 7 (ప్రభాత సమాచారం)**

బుద్ధుడి బోధనలు సమాజంలో ఉన్నతమైనవని బౌద్ధభిక్షువులు పూజ్య భంతే జీవక్, కమల్ ధమ్మ అన్నారు. మండలంలోని మిలింద్ నగర్ త్రిరత్న బుద్ధ విహార్‌లో ఆషాడ పౌర్ణమి సందర్భంగా వర్షవాస్ దివస్‌ను వైభవంగా నిర్వహించారు. బుద్ధుడి ప్రవచనాలతోపాటు బుద్ధ , ధమ్మంపై గ్రంథ పఠనము, ప్రవచనాలు వినిపించారు. ప్రవచనాలు మూడు నెలల వరకు కొనసాగుతాయని వెల్లడించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బుద్ధుడి మార్గంలో నడువాలని సూచించారు. బుద్ధుడి ప్రవచనాలతో శాంతి సందేశాలు లభిస్తాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుద్ధడి బోధనాలను పాటిస్తున్నారని తెలిపారు. మంచి మార్గాలపై సమాజం నడిస్తే అన్ని రకాల శాంతియుత వాతావరణం ఉంటుందని తెలిపారు. బౌద్ధ ఉపాసకులు. ఉపాసకినులు తదితరులు పాల్గొన్నారు.

**రిమ్స్ డిప్యూటీ మెడికల్**

# సూపరింటెండెంట్ల నియామకం

**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**

రిమ్స్ ఆసుపత్రిలో మరింత మెరుగైన సేవలు అందించడానికి డిప్యూటీ మెడికల్ సూపరింటెం డెంట్లను నియమించినట్లు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ మెడికల్ సూప రిండెంట్లకు నియామక పత్రాలు అందజేసి శాలువతో సన్మానించారు. ఇందులో రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ నరేందర్ బండారి,రిమ్స్ జనరల్ ఆస్పత్రిలో డిప్యూటీ మెడికల్ సూప రిండెంట్‌గా డాక్టర్ దీపక్ పుష్కర్, రిమ్స్ జనరల్ ఆస్పత్రి లో ఉదయం వేళలో ఆర్ఎంఓ గా డాక్టర్ సి.ప్రసూన్ రెడ్డి, మధ్యాహ్నం వేళలో ఆర్ఎంఓ డాక్టర్ వసంత్ రావు,రాత్రి వేళల్లో ఆర్ఎంఓ, డాక్టర్ జె.కృష్ణ ప్రసాద్, రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆర్ఎంఓ గా డాక్టర్ చంపత్ రావ్ లకు బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.

**కాంగ్రెస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా**

# ఇన్‌చార్జీగా అనిల్ యాదవ్

**ఆదిలాబాద్, జూలై 7 (ప్రభాత సమాచారం)**



క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించిన టీపీసీసీ.. తాజాగా ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీలను నియమించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌కు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆమోదముద్ర వేశారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. వెంటనే రంగంలోకి దిగి గ్రామ స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పార్టీ కమిటీల నియామక ప్రక్రియ పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ పటిష్టతపై అధిష్టానం దృష్టి సారించడంపై శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.